సామాన్యుడి ఆయుధం

ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

పేజీలు : 8

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 278 పేజీలు: 8 బుధవారం 19 -2-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

# సైబర్ భద్రతలో సూపర్

- తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది
- షీల్డ్-2025 సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- సైబర్ నేరాల దర్యాప్తులో ఆదర్శంగా ఉన్నాం



హైదరాబాద్: సైబర్ భద్రతలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాల దర్యాప్తులోనూ దేశానికే ఆదర్శంగా ఉన్నామని చెప్పారు. ఈ తరహా నేరాలను నియంత్రించడంలో జాతీయ స్థాయిలో తెలంగాణ ముందు వరుసలో ఉందంటూ కేంద్ర ప్రభుత్వం కితాబిచ్చిందని గుర్తు చేశారు. సైబర్ నేరాలు ఆకాశమే హద్దుగా కొత్త రూపాలు సంతరించుకుంటున్నాయని, వీటిని అరికట్టేందుకు ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం ఒక యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు షీల్డ్-2025 వంటి సైబర్ సెక్యూరిటీ సదస్సులు మంచి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ),

- మిగతా 2వ పేజీలో



# టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు

- ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ
- నూతన పద్ధతులతో 30% వృద్ధి సాధ్యం
- ఏఐతో రొయ్యల వ్యాధులు విశ్లేషించవచ్చు
- ప్రకృతి సేద్యంతో ప్రపంచవ్యాప్త డిమాండ్
- ఆక్వా రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం
- నిబంధనల ప్రకారమే సాగు చేపట్టాలి
- 'ఆక్వా టెక్ 2.0' సదస్సులో సీఎం

అమరావతి,:రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా రంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. టెక్నాలజీని వాడితే ఆక్వా రంగంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఖర్చులు తగ్గించేందుకు, నాణ్యత పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఆక్వా రంగంలోనూ విరివిగా వాడాలన్నారు. రొయ్యలకు ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందో ఏఐతో ముందే విశ్లేషించి తెలుసుకోవచ్చని, సరైన మందులతో ముందుగానే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సాంకేతికను

- మిగతా 2వ పేజీలో



## కుంభమేళాలో పవన్ దంపతుల

# పుణ్యస్నానం

- తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్
- కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య

ప్రయాగ్‌రాజ్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు.

# తప్పు చేసినోళ్లు.. ఎక్కడున్నా వదలం

- టీడీపీకి కొమ్ముకాసే పోలీసు అధికారులు, ఆ పార్టీ నేతలకు వైఎస్ జగన్ హెచ్చరిక
- వారు రిటైరైనా వదిలిపెట్టం.. సప్త సముద్రాల ఆవల ఉన్నా రప్పించి చట్టం ముందు నిలబెడతాం
- పోలీసులూ.. మూడు సింహాలకు సెల్యూట్ చేయండి.. టీడీపీ నాయకులకు కాదు..
- పోలీసులు సుమోటోగా పెట్టిన కేసుల్లో ఎక్కడా వల్లభనేని వంశీ పేరు లేదు
- ఆయన సామాజిక వర్గంలో మరెవరూ లీడర్లుగా ఎదగకూడదు.. అందుకే వంశీ, కొడాలి నానిపై చంద్రబాబుకు దుగ్ధ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న వంశీని పరామర్శించిన వైఎస్ జగన్



అమరావతి: చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులను వదిలిపెట్టేది లేదని.. వారు ఎక్కడున్నా తీసుకొచ్చి బట్టలు ఊడదీసి చట్టం ముందు నిలబెడతామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. అన్యాయం చేసిన అధికారులు, నాయకులు ఎవరినీ వదిలి పెట్టబోమన్నారు. 'మీ టోపీలపై కనిపించే మూడు సింహాలకు సెల్యూట్ చేయండి..! టీడీపీ నాయకులకు కాదు..! మీ వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి..' అని పోలీసులకు హితవు పలికారు. 'టీడీపీ నాయకులు ఆడించినట్లల్లా ఆడుతూ అన్యాయాలు చేస్తే.. ఎల్లకాలం ఆ ప్రభుత్వమే ఉండదని గుర్తుంచుకోండి..! రేపు మేం అధికారంలోకి వస్తాం.. అన్యాయం చేసిన

- మిగతా 2వ పేజీలో

# అగ్ర రాజ్యాల స్నేహగీతం

- చర్చల్లో పాల్గొన్న అమెరికా, రష్యా, సౌదీ మంత్రులు
- అమెరికా, రష్యా చర్చల బాట
- రియాద్‌లో మంత్రుల స్థాయి మంతనాలు
- ద్వైపాక్షిక బంధాల పునరుద్ధరణకు నిర్ణయం
- త్వరలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్!
- జెలెన్స్కీతో భేటీకి పుతిన్ సిద్ధం: రష్యా
- మేం లేకుండా మాపై చర్చలా: జెలెన్స్కీ

2లో

# ఏపీ అక్రమ నీటి తరలింపును అడ్డుకోండి

- కృష్ణా నీటి వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి
- మూసీ పునరుద్ధరణకు రూ.4 వేల కోట్లు ఇవ్వండి
- అఖిల భారత టిపారుదల శాఖ మంత్రుల సదస్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్ విజ్ఞప్తి



2లో

# రంజాన్ భక్తులకే మినహాయింపా?

- మీలో హిందువుల రక్తం ఉందా?
- ఈ ప్రభుత్వం ఉండేది ఐదారు మాసాలే.. వచ్చేది బీజేపీ సర్కారే
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



2లో



# తప్పు చేసినోళ్లు.. ఎక్కడున్నా వదలం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, నాయకులను చట్టం ముందు నిలబెడతా..' అని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్టై విజయవాడలోని జిల్లా జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైఎస్ జగన్ మంగళవారం పరామర్శించారు. వంశీ సతీమణి పంకజశ్రీతో కలిసి జైలు లోపలికి వెళ్లారు. పార్టీ సీనియర్ నేతలు, నాయకులెవరినీ జైలు అధికారులు లోపలకు అనుమతించలేదు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను సైతం బయటే నిలువరించారు. మరోవైపు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో జైలు పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వారందరినీ పోలీసులు చాలా దూరంలోనే అడ్డుకున్నారు. వల్లభనేని వంశీని పరామర్శించిన అనంతరం జైలు బయట వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలను సాక్ష్యాధారాలతో ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

**వంశీ ఏ తప్పూ చేయకున్నా..**

వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన తీరు, ఆయన మీద పెట్టిన తప్పుడు కేసు రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు అద్దం పడుతోంది. వంశీని అరెస్ట్ చేసిన తీరు ఒకసారి గమనిస్తే.. అత్యంత దారుణంగా లా అండ్ ఆర్డర్ బ్రేక్ డౌన్ కనిపిస్తోంది. ఈ కేసులో గన్నవరం టీడీపీ కార్యాలయంలో దాడి జరిగిందని చెప్పి ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ అనే వ్యక్తి గన్నవరం టీడీపీ(%ణూ%) ఆఫీస్‌లో పని చేస్తున్నారు. ఆ వ్యక్తి సాక్షాత్తూ తానే న్యాయమూర్తి సమక్షంలో వాంగ్మూలం ఇచ్చారు. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని అందులో ఆయన చెప్పినప్పటికీ తప్పుడు కేసు బనాయించారు.

**మేం ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు..**


2023 ఫిబ్రవరి 19న మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో పట్టాభి అనే వ్యక్తితో వంశీని భరించలేని విధంగా చంద్రబాబు బూతులు తిట్టించారు. 'వాడో పిల్ల సైకో. నేనే గన్నవరం వెళ్తా.. ఎవడేం పీకుతాడో చూస్తా... ఆ వంశీ సంగతి చూస్తా... నియోజకవర్గం నుంచి బయటకు విసిరేస్తా..' అని పట్టాభి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. మర్నాడు ఫిబ్రవరి 20న కూడా అదే పట్టాభిని చంద్రబాబు గన్నవరం పంపాడు. అక్కడ పట్టాభి మళ్లీ ప్రెస్‌మీట్ పెట్టి వంశీని తిట్టాడు. అంతేకాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పోగేసిన మనుషులను వెంట బెట్టుకుని పట్టాభి ఒక ప్రదర్శనగా వైఎస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడికి బయలుదేరాడు. వైఎస్సార్‌సీపీ ఆఫీస్ వద్దకు చేరుకుని అక్కడ శీనయ్య అనే దళిత సర్పంచ్‌పై దాడి చేశారు. దీన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన గన్నవరం సీఐ కనకారావుపైనా వారు దాడి చేయడంతో ఆయన తల పగిలింది. ఆయన కూడా దళిత సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. టీడీపీ వారు పెద్ద సంఖ్యలో దాడికి సిద్ధం కావడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిఘటించేందుకు గట్టిగానే ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఇరువైపుల వారిపై కేసులు నమోదు చేశారు. నిజానికి ఆ రోజు మా ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎక్కడా ఏకపక్షంగా వ్యవహరించలేదు. పోలీసుల చర్యలను అడ్డుకోలేదు. కేసు నుంచి బయటపడే ప్రయత్నమూ చేయలేదు.

# అగ్ర రాజ్యాల స్నేహగీతం

రియాద్: డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టగానే అమెరికా విదేశాంగ విధానంలో కీలక మార్పుచేర్పులు చోటుచేసుకుంటున్నాయి. అందులో భాగంగా అన్నిరకాలుగానూ మూడేళ్లుగా దాదాపుగా వెలి వేసిన రష్యాతో ఏకంగా ఉన్నతస్థాయి చర్చలకు అమెరికా తెర తీసింది. దాని మిత్ర దేశం సౌదీ అరేబియా వేదికగా మంగళవారం జరిగిన ఈ చర్చలకు అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లవ్రోవ్ స్వయంగా సారథ్యం వహించడం విశేషం. సౌదీ విదేశాంగ మంత్రి యువరాజు ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్, అమెరికా, సౌదీ ఆ దేశ జాతీయ భద్రతా సలహాదార్లు తదితరులు ఇందులో పాల్గొన్నారు. ద్వైపాక్షిక బంధాలను మెరుగు పరుచుకోవడంతో పాటు ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించడం ప్రధాన ఎజెండాగా చర్చలు జరిగాయి. కానీ ఈ కీలక చర్చల్లో ఉక్రెయిన్‌కే ప్రాతినిధ్యం కల్పించకపోవడం విశేషం. దీనిపై ఆ దేశం తీవ్ర అసంతృప్తి వెలిగక్కింది. తమ భాగస్వామ్యం లేకుండా తీసుకునే ఎలాంటి నిర్ణయాలనూ అంగీకరించబోయేది లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ కుండబద్దలు కొట్టారు. ఉక్రెయిన్‌పై జరుపుతున్న చర్చల్లో తమను పక్కన పెట్టడం పీమేరకు సబబంటూ పలు యూరప్ దేశాలు కూడా నొసలు విరుస్తున్నాయి. రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా దన్ను పూర్తిగా తగ్గిపోతున్న నేపథ్యంలో భావి కార్యాచరణపై యూరప్ దేశాలన్నీ సోమవారం కీలక సమావేశం జరపడం తెలిసిందే. ఈ పరిణామాలన్నీ అంతర్జాతీయంగా సరికొత్త సమీకరణాలకు, పునరేకీకరణలకు దారితీసేలా కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

**త్వరలో ట్రంప్, పుతిన్ భేటీ**

ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో అమెరికాతో పాటు పలు యూరప్ దేశాలు రష్యాపై తీవ్ర ఆంక్షలు విధించడం, ఆ దేశాన్ని అంతర్జాతీయంగా దాదాపుగా ఏకాకిని చేయడం తెలిసిందే. అలా మూడేళ్లుగా అట్టడుగుకు దిగజారిన అమెరికా, రష్యా సంబంధాలను మెరుగుపరుచుకునే దిశగా రూబియో, లవ్రోవ్ భేటీలో పలు నిర్ణయాలు జరిగాయి. వాషింగ్టన్, మాస్కో రాయబార కార్యాలయాల్లో సిబ్బంది సంఖ్యను పెంచాలని నిర్ణయించినట్టు రూబియో మీడియాకు తెలిపారు.




"అలాగే ఇరు దేశాల అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ వీలైనంత త్వరగా భేటీ కానున్నారు. తేదీ తదితరాలు ఖరారు కావాల్సి ఉంది" అని వివరించారు. అధినేతలిద్దరూ గత వారం సుదీర్ఘంగా ఫోన్లో సంభాషించుకోవడం తెలిసిందే. ఈ పరిణామం అంతర్జాతీయంగా సంచలనం సృష్టించింది. ఆ వెంటనే రష్యాపై యుద్ధంలో ఇప్పటిదాకా ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తూ వస్తున్న సహాయ సహకారాలకు చాలావరకు తెర దించుతూ ట్రంప్ వరుస నిర్ణయాలు తీసుకున్నారు.

# టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

జోడించి, నూతన పద్ధతులు అవలంబిస్తే.. ఆక్వా రంగంలో 30% వృద్ధి రేటు సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్‌లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ), ఏపీ మత్స్యశాఖ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన 'ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ టెక్-2.0' సదస్సుకు చివరిరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. "రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 4 లక్షల ఎకరాల ఆక్వా సాగు 2029-30 నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలి. అయితే కాలుష్య రహితంగా ఆక్వా సాగవ్వాలి. ప్రకృతి సేద్యం ద్వారా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ విధానాన్ని అమలు చేయాలి. ఆక్వా దాణా విషయంలో తగు మార్పులు చేయాలి. ప్రతి ఆక్వా రైతూ సాగు వివరాలు రిజిస్టర్ చేయించుకోవాలి. ఇష్టానుసారం చేస్తానంటే మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుంది. ఆక్వాకు ప్రాధాన్యమే మా ప్రభుత్వ అభిమతం. నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. కాలుష్య నియంత్రణ విషయంలో కఠినంగా ఉంటాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో 8.8% ఆక్వా వాటాగా ఉంది. ఉత్పత్తి తక్కువున్నా వియత్నాం వాళ్లు విలువ జోడింపులో ముందున్నారు. వియత్నాం 3.9 మిలియన్ టన్నులు ఎగుమతుతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ టన్నుల ఎగుమతి చేస్తూ 3 మిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయి. పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్ ఉంటేనే వ్యవసాయ ఆధార పరిశ్రమకు భవిష్యత్ ఉంటుంది. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలా ప్రోత్సాహం అందిస్తుంది. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. ప్రపంచ ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా సాగులో మార్పులు చేయాలి. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా



మారిపోతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి" సీఎం చెప్పారు.

# ఏపీ అక్రమ నీటి తరలింపును అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని నివారించడానికి ఈ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని రాష్ట్ర నీటి పా రుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన 2వ అఖిలభారత నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం జలాశయం, నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నదని ఆపాలని కోరారు. ఏపీ వాడుకుంటున్న నీటిని కచ్చితంగా లెక్కించడానికి టెలిమెట్రీ కేంద్రాలను ఏర్పాటు చేసి కృష్ణా బోర్డు పర్యవేక్షించాలని విన్నవించారు. కృష్ణా జలా ల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి పై కృష్ణా ట్రిబ్యునల్%-%2 నిర్ణయం వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాల మూరు%-%రంగారెడ్డి, సమ్మక్క%-%సారక్క, సీతా రామ ప్రాజెక్టులకు సత్వరంగా నీటి కేటాయింపులు జరపాలని కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, ఇతర బరాజ్‌ల పునరుద్ధరణకు తీసుకోవా ల్సిన శాశ్వత చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సత్వరంగా నివేదిక ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని మంత్రి ఉత్తమ్ కోరారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు కేంద్రం నిధులు ఇవ్వాలని కోరారు.

# సైబర్ భద్రతలో సూపర్

(మొదటి పేజీ తరువాయి)

సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి 'షీల్డ్%-%2025 సైబర్ సెక్యూరిటీ సదస్సు'ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సీఎం మంగళవారం ప్రారంభించారు. అలాగే టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీఓసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫ్‌సీ), చిన్నారులపై లైంగిక వేధింపుల కేసులను పరిష్కరించే చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం సదస్సునుద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**హెల్ప్‌లైన్ నంబర్ 1930 అందరికీ చేరాలి**

'సైబర్ నేరగాళ్లు ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా దాదాపు రూ.22 వేల కోట్లు కాజేసినట్లు అంచనాలు ఉన్నాయి. ప్రజల జీవన స్థితిగతులను, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి ప్రమాదకరమైన పరిణామాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. ఫేక్‌న్యూస్, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తి కూడా సమాజానికి చేటు చేస్తున్నాయి. సమాజంలో కొంతమంది జరగని నేరాలు జరిగినట్టు, జరగని దాడులు జరిగినట్టు లేదా మరో రూపంలో డీప్ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్నారు. ఆర్థిక నేరాలతో పాటు ఇలాంటి వాట్నింటినీ నియంత్రించాల్సిన అవసరం ఉంది. సైబర్ నేరాలను అరికట్టడానికి ఐటీ సంస్థలు, నిపుణులతో కలిసి తెలంగాణ నిబద్ధతతో పనిచేస్తోంది. ఇందులో భాగంగా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 నిర్విరామంగా 24 గంటలూ పనిచేస్తోంది. ఈ విషయాన్ని అందరికీ చేరవేయాలి..' అని ముఖ్యమంత్రి చెప్పారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాల్లో భాగంగా జాతీయ స్థాయిలో ఈ సదస్సు ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు టీజీసీఎస్‌బీ డీజీ శిఖాగోయల్, ఇతర సిబ్బందిని అభినందించారు.

**ఆదిలోనే అడ్డుకట్ట వేయాలి: మంత్రి శ్రీధర్‌బాబు**

డేటా భద్రతకు సంబంధించి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరలో తెలంగాణలో కొత్త సెక్యూరిటీ పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించడం కాకుండా ఆదిలోనే



అడ్డుకట్ట వేసే వ్యవస్థ రావాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు ఏటా 10 ట్రిలియన్ డాలర్ల సొమ్ము కొల్లగొడుతున్నారని చెప్పారు. భారత్‌లో రూ.15 వేల కోట్ల వరకు దోచుకున్నారని తెలిపారు. చాలామంది మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదన్నారు. ఒక్కసారి డబ్బులు కోల్పోతే రికవరీ కష్టమని, ప్రజలే సైబర్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోడర్న్ పోలీసింగ్‌లో టెక్నాలజీ అత్యంత కీలకమని డీజీపీ జితేందర్ అన్నారు. సైబర్ సెక్యూరిటీ పరిశోధన, విధాన సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధిలో భవిష్యత్ సహకారాల కోసం షీల్డ్%-%2025 విద్యారంగ భాగస్వామ్యులైన ఐఐటీ హైదరాబాద్, నల్సార్, ఐఎస్‌బీలతో ఎంఓయూలు కుదుర్చుకుంటున్నట్టు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. కార్యక్రమంలో హోం శాఖ కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ జనరల్ రమేశ్ ఖాజా, 14 రాష్ట్రాలకు చెందిన పలువురు సీనియర్ పోలీస్ అధికారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ, టెలికాం, రక్షణ.. ప్రజా విధాన సంస్థలు, స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సు బుధవారం కూడా కొనసాగనుంది.

# రంజాన్ భక్తులకే మినహాయింపా?

హైదరాబాద్, మంచిర్యాల, రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులందరికీ సాయంత్రం 4 గంటల్లోపే విధులను ముగించుకుని వెళ్లిపోవచ్చని మినహాయింపు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. మా అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులకు ఎందుకు ఆ వెసులుబాటు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీశారు. వారు చేసిన పాపమేంది? అని మండిపడ్డారు. మంగళవారం మంచిర్యాలలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. 'అయ్యప్ప మాల వేసుకునే భక్తులు భిక్ష చేయడానికి ఎన్ని ఇబ్బందులుంటాయో అందరికీ తెలుసు. మధ్యాహ్నం భిక్ష చేయకుండా పస్తులుండి విధులకు వెళ్లాల్సిన పరిస్థితి. ఒకవేళ సమయానికి వెళ్లకపోతే సస్పెండ్ చేస్తారనే భయంతో డ్యూటీలకు పోతరు. భవానీ, హనుమాన్ భక్తులదీ అదే పరిస్థితి. కానీ రంజాన్ భక్తులకు మాత్రమే మినహాయింపు ఎట్లా ఇస్తారు?' అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్‌లో హిందువులారా.... మీలో నిజంగా హిందూ రక్తమే ప్రవహిస్తే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. 'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిధులివ్వడంలేదని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్‌కు నేను సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే అంశాన్ని రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి రావాలని సవాల్ చేస్తున్నా. కాంగ్రెస్ ప్రభుత్వంలోని టాప్ 10లో ఉన్న వాళ్లు దోపిడీ, అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు.

# కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు. ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు.

3
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 -2-2025

# కాలుష్య నిబంధనలు పాటించని గ్రానైట్ క్వారీలను మూయించాలి

పాలిష్ యూనిట్లను సిజ్ చెయ్యాలి

మున్సిపాలిటీ అధికారాలు వెంటనే స్పందించాలి

సీపీయం జిల్లా నాయకులు శేషయ్య



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను పాటించని గ్రానైట్ క్వారీలను,పాలీషింగ్ యూనిట్లను సీజ్ చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పి వి శేషయ్య ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరారు. కనిగిరి గార్లపేట రోడ్డు నందలి గ్రానైట్ క్వారీ పాలిషింగ్ యూనిట్ యజమానులు తమ ఫ్యాక్టరీ నందలి వ్యర్థాలను రోడ్డుపైకి తరలిస్తుండడంతో, రోడ్డు కుంచిన్చుకుపోవడమే కాకుండా, రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఈ సమస్య తీవ్రతపై 2023 ఏప్రిల్ 9 న ఆర్ అండ్ బి అధికారులను, ఏప్రిల్ 18న కనిగిరి ఆర్డీవోకు వామపక్ష ప్రజాసంఘాలు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. దీనితో ఆర్ అండ్ బి అధికారులు ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న 11 గ్రానైట్ కంపెనీలకు 25.4.2023 న నోటీసులు అందజేయడం, ఆ వెంటనే తమ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా మైన్స్ అధికారులు కూడా హాజరయ్యారు. సమస్య తీవ్రతను, ప్రజలు పదేపదే చేస్తున్న ఫిర్యాదుల గురించి చర్చించారు. ఇకపై గ్రానైట్ క్వారీ మరియు పాలిషింగ్ యూనిట్ యజమానులు, తమ సొంత డబ్బులతో భూమి కొనుగోలు చేసుకుని, క్వారీ గ్రానైట్ వ్యర్థాలను సొంత డంపింగ్ యార్డులకు చేర్చాలని, రోడ్డు మీదకు తరలించరాదని ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ హెచ్చరికలు ఆరు నెలలపాటు పని చేశాయి. అనంతరం పరిస్థితి యథాస్థితికి చేరింది. శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడలేదు. ఇటీవల స్థానిక శాసనసభ్యుల దృష్టికి ప్రజలు ఈ సమస్యను తీసుకురావడం, వెంటనే సంబంధిత అధికారులు, క్వారీ మరియు పాలిషింగ్ యజమానులతోసమావేశం నిర్వహించి చర్చించడం జరిగింది. ప్రజల దృష్టిని మళ్లించేందుకు మైన్స్ అధికారులు ఆడుతున్న నాటకాలను కట్టిబెట్టాలని పివి శేషయ్య అన్నారు. పర్యావరణ నిబంధనలను పాటించని గ్రానైట్ క్వారీలను పాలిసింగ్ యూనిట్లను తక్షణమే సీజ్ చేసేందుకు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 22.4.2022 న కంపెనీ చట్టం కింద నమోదైన 11 కంపెనీలకు, నేడు గ్రానైట్ కంపెనీల వద్ద యజమానులు ప్రదర్శించిన తమ కంపెనీల పేర్లకు పొంతన లేదన్నారు. 2024 డిసెంబర్ నాటికి ప్రభుత్వ అనుమతులతో నడుపుతున్న కంపెనీల పేర్లను బహిరంగంగా ప్రకటించాలని, బినామీ పేర్లతో నడుస్తున్న కంపెనీలను నిషేధించాలని ప్రభుత్వ ఉన్నతాధికారులను సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరారు.



## వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కొట్లు కేటాయించాలి

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలంటూ ఈనెల 20న మండల స్థాయి అధికారుల వద్దకు రైతు సంఘం ఆధ్వర్యంలో రాయబారం పంపే కరపత్రాన్ని మంగళవారం పీసి పల్లిలో ఆవిష్కరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. దశాబ్దాలుగా వెనుకబడిన పిసిపల్లి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ఏకైక పరిష్కార మార్గం వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చడమే. అందుకోసం వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసేందుకు ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్లో 2000 కోట్లరూపాయలు నిధులు కేటాయించాలంటు, ఈనెల 20వ తేదీన మండల స్థాయి అధికారుల వద్దకు రైతు సంఘం ఆధ్వర్యంలో రాయబారం పంపుతున్నారు .ఈ విషయాన్ని ప్రచారం చేసేందుకు మండలం కేంద్రంలో కరపత్రాన్ని మంగళవారంఆవిష్కరించారు. అనంతరం మండలంలోని అనేక గ్రామాల్లో కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏరువ నరసింహం,పి మహేష్ ,సి.టీ .పాల్ బడుగు కోటేశ్వరరావు ,కొడవటికంటి జీవరత్నం ,కొడవటికంటి కొండయ్య, సత్తెనపల్లి నరసింహం పాల్గొన్నారు.

## పట్టణంలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్ఐ



**పొదిలి అస్త్రం ప్రతినిధి :** నేరాలను,ప్రమాదాలను కట్టడి చేయడానికి పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎస్సై వి.వేమన పరిశీలించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛ నియా సంఘటనలు జరగకుండ ఇటీవల 20 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. వివిధ సెంటర్ లలో ఏర్పాటు చేసిన ప్రతి కెమెరాను వాటి పనితీరు విధానాన్ని ఆయన క్షుణంగా పరిశిలించారు.

## కనిగిరిని చుట్టేస్తున్న ఎస్సై మాధవరావు

పగలు లేదు రాత్రి లేదు నిరంతరం పట్టణంలో నిఘా

రాత్రిపూట పట్టణంలో సిఐ ఖాజావలి ఆధ్వర్యంలో ముమ్మర గస్తి

లాడ్జిలపై నిఘా పెంచిన కనిగిరి పోలీసులు

మందుత్రాగి వాహనాలు నడిపే వారికీ చుక్కలు చూపిస్తున్న ఎస్సై



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** హనుమంతునిపాడు మండలంతోపాటు కనిగిరి పట్టణాన్నిహనునుమంతునిపాడు ఎస్సై కె. మాధవరావు చుట్టేస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ అసాంఘిక శక్తులకు సింహస్వప్నంగామారాడు. పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీలునిర్వహిస్తున్నారు. మందు త్రాగి ద్విచక్ర వాహనాలను నాడపాలంటే వాహనా చోధకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రతి రోజు డ్రింక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నాడడంతో మందు బాబులుబెంబేలెత్తుతున్నారు. సిఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్సై మాధవరావు పోలీస్ సిబ్బందితోటి రాత్రిపూట పట్టణంలో ముమ్మరగస్తి ఏర్పాటు చేశారు. అనుమానస్పద మృతులనుకూడ తక్కువ సమయంలోనే చేధిస్తున్నారు. రౌడీ షీటర్లు మరియు జోబిదొంగలకు కౌన్సిలింగ్ ఇవ్వడమే కాకుండ వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎస్సై స్వయంగా రాత్రిపూట పట్టణంలోకి వచ్చే వివిధ వాహనాలను ఎస్సై మాధవరావు క్షుణంగా పరిశీలిస్తున్నాడు. గతంలో ఎన్నడులేని విధంగా పట్టణంలోని లాడ్జీలలో నిరంతరం తనిఖీలు చేపట్టడంతో కనిగిరిలో పోలీస్ లాఠీ బాగా పనిచేస్తుందని పోలీసులు ప్రసంశలు అందుకుంటున్నారు. ఇలాగే పోలీస్ లాఠీ పనిచేస్తే నేర నియంత్రణ అదుపులో ఉండే అవకాశం ఉండవచ్చు. ఏది ఏమైనా పోలీస్ సిబ్బందికి ఆల్ దా బెస్ట్ చెబుదాం...

# లే.అవుట్లలో నిర్మాణాలు సక్రమమేనా ?



**కొండపి అస్త్రం ప్రతినిధి :** నియోజకవర్గ కేంద్రమైన కొండపి లో ప్రజలకు నివాస యోగ్యగంగా ఉన్న లే అవుట్లు సక్రమమేనా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంఘటనకు సంబంధించి వివరలోకి వెళ్ళితే, కొండపి లోని కొండపి గడియారం వారి కండ్రిక సర్వే నెంబర్ 71/2, 71/3 సర్వే నెంబర్ లలో, అనధికార లే అవుట్లు కొనసాగుతున్నాయి. ఈ క్రమం లో అందులో నిర్మాణాలు సైతం వేగవంతం అందుకున్నట్లు సమాచారం. ఈ నిర్మాణాలకి సంబందించి ఎటువంటి అనుమతి పత్రాలు లేవు. అసలు లే అవుట్ నిర్మించాలంటే, పంచాయతీ అప్రూవల్, రెవిన్యూ అధికారులచే ల్యాండ్ కన్వర్షషన్, ఇవ్వాల్సి ఉంటుంది. కానీ క్షేత్ర స్థాయిలో ఆవేమి లేకుండా, నిర్మణాలు చెప్పట్టడం గమనార్హం అంతేకాక ఇవ్వని చేయడం వల్ల సంబంధిత లే అవుట్ నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదయానికి నిర్మాణదార్లు గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనా మేషలు లెక్కించడం వెనుక కారణాలు తెలియడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన నిధులు రాబట్టడం తో పాటు, వస్తావా స్థలం యాజమాన్యానికి న్యాయం చేయాలనీ పలువురు కోరుతున్నారు. పెట్టుబడిగా పెట్టి స్థలం కొనుగోలు చేసిన కొందరు చెప్పు కోలేని ఇబ్బందులను ఎద్దురుకుంటున్నట్లు సమాచారం ఇప్పటికైనా అధికారులు భాదితులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి బి. అంకయ్య వివరణ కోరగా, సంబంధిత స్థలాన్ని పరిశీలించామని. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

# పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలోనే రోగులకు శస్త్ర చికిత్సలు**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**కొండిపి అస్త్రం ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి ఆస్పత్రిలోని అన్ని వార్డులు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు రికార్డులు పరిశీలించి, అక్కడ అందుతున్న సేవల గురించి మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగిన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పేదల వైద్యం ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తోందని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కొండపి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన పరికరాల్ని సమకూర్చి త్వరలోనే ఇక్కడే ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల ప్రజలపై ఆర్థిక భారం తగ్గి జరుగుమల్లి, కొండపి, మర్రిపూడి మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డు ఏర్పాటు చేస్తామని, రోగుల బెడ్ల వరకు ఆక్సిజన్ సప్లై కూడా అందిస్తామన్నారు. గుండెపోటుకు ఈ ఆస్పత్రిలోనే వైద్యులు ప్రథమ చికిత్స అందించేందుకు అన్ని పరికరాలు ఉన్నాయని, గుండెపోటుకు గురైన వారు సుదూర ప్రాంతాలకు వెళ్లేముందు ఇక్కడికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి థియేటర్ లైట్ ని ఉచితంగా అందజేసిన రమేష్ సంఘమిత్ర ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి అభినందనలు తెలిపారు. జిబీఎస్ వ్యాధి కొత్తగా వచ్చింది కాదని, దీనిపై ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా జిబీఎస్ లక్షణాలు కనిపిస్తే వైద్యులు వెంటనే జీజీహెచ్ కి పంపించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.

## రెవెన్యూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

**జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ**



ఒంగోలు అస్త్రం ప్రతినిధి : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు ఆర్డిఓ కార్యాలయంలో ఆయన ఒంగోలు, కొత్తపట్నం, చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలు, వాటి కేటగిరీలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, పురోగతిపై సమీక్షించారు. రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించినందున ఆ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా సహేతుక పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీమతి కె.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

4
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 -2-2025



## డయాలసిస్ సెంటర్ ఆధునీకరణకు వితరణ

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కు ఒక దాత 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫ్లోరైడ్ బాధితులు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయినా ఎస్ కే అబ్దుల్ ఖాదర్ ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ కేంద్రం ఆధునీకరించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కి 50000/- రూ.లను అందజేస్తున్న అందజేశారు. అబ్దుల్ ఖాదర్ ఔద్దర్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## పెరిగిన చెట్లను నరికి వేసిన కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలి

**ఎంపీపీ జనగామ శరత్ రావు .**



అస్త్రం ప్రతినిధి:ముస్తాబాద్ మండలంలో మద్దికుంట 33 కెవి నూతన విద్యుత్ లైన్ వేస్తున్న క్రమంలో చెట్ల మధ్యలో స్తంభాలు వేస్తూ ఏండ్ల ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేస్తే విద్యుత్ లైన్ వేస్తున్నారు ఇలాంటి అనుమతులు తీసుకోకుండానే చెట్లను నరకడంపై మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు విద్యుత్ లైన్ కాంట్రాక్టర్ పై చెట్లను నరకడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే సంబంధిత విద్యుత్ అధికారులు ఏఈ డిఈ లతో మాట్లాడి నూతన విద్యుత్తుల నిలుపుదల చేయాలని అన్నారు లక్షలు వెచ్చించి రోడ్డు ఇరువైపులా చెట్లను పెట్టిన వాటిని గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎలా నరుకుతారని మండిపడ్డారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి..

**మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 18:** చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 12వ



వార్డు పరిధిలోని పట్టభద్రులను మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షులు నిజానాపురం చందు లతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూర్ నరేందర్ రెడ్డి కి మద్దతిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూటికి నూరు శాతం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పట్టభద్రులు అందరికీ ఎవరు ఓటు వేయాలో తెలుసని బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నరేందర్ రెడ్డి పై దుష్ప్రచాలు ప్రచారాలు చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి వచ్చేలా తీర్పునిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొట్టా అశోక్, పేరుమల్ల గంగయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప, మాజీ ఎంపీపీ కృష్ణ హరి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు రమేష్, శంకర్, రాములు, చంద్రయ్య, తిరుపతి, రాజేందర్, ప్రసాద్ కైలాసపతి, శేఖర్, కొమురయ్య, గంగరాజు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిని మరో ఝాన్సీ లక్ష్మి కావాలి!

## తప్పుగా ప్రవర్తిస్తే ధైర్యంగా ఎదుర్కోండి

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన సదస్సు





**పొన్నలూరు అస్త్రం ప్రతినిధి:** ప్రతి విద్యార్థిని మరో ఝాన్సీ లక్ష్మీల మెలిగిన నాడే సమస్యలు దూరంగా ఉంటాయని ఎస్సై హానూక్ విద్యార్థులకు సూచించారు.పొన్నలూరు మండలంలోని మాలపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై ఎస్సై హనూక్ విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పట్టుదలతో విద్యను అభ్యసించాలన్నారు, తమ కాళ్లపై తాము నిలబడి ధైర్యంగా ఉండగలిగే స్థాయిలో ప్రతి విద్యార్థిని ఉన్నట్లయితే సమస్యలు దరి చేరవన్నారు. వీధి కుక్కలు అరిస్తే కర్ర పట్టి ఎలా బెదిరిస్తామో అలానే ఆకతాయిలు వేధిస్తే ధైర్యంగా నిలబడి అధికారులకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు వెంటపడి వేధిస్తే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని బాలికలకు సూచించారు. యువకులు ఉపాధ్యాయులు వెకిలి చేష్టలు చేసిన అసభ్యకరంగా ప్రవర్తించిన సంబంధిత ఉన్నతాధికారులకు లేదా పోలీసులకు తల్లితండ్రులకు తెలియజేయాలని భయపడితే ఇబ్బందులు పడక తప్పదు అన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా కృషి చేయాలని ఎస్ఐ సూచించారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి:రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

- విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి
- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి
- 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి
- ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి
- వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు
- ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కు సన్నద్ధం కావాలి
- ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల,:** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పోందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు.రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మిషన్ భగీరథ సి అమరేందర్ ఈ జానకి ఇరిగేషన్ అధికారులు అమరేందర్ రెడ్డి సివిల్ సప్లై అధికారులు వసంత లక్ష్మి రజిత సెస్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

5
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ప్రజల
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 -2-2025



## అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**వచ్చేనెల మూడవకు వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు**

**27న కనులపండుగగా జరగనున్న రథయాత్ర**

**భక్తులకు సౌకర్యాలు కలిపిస్తామన్న . ఈవో**

**పొదిలి అస్త్రం ప్రతినిధి :** అంకురార్పణతో మంగళవారం పొదిలి శివాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 26వతేదీ శివరాత్రి పండుగ మరుసటిరోజు జరుగనున్న రథోత్సవం సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్న సందర్భంగా పోలీసుల సహాయంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసి ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపిన దేవాదాయ శాఖ అధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు.వేసవికాలం సమీపిస్తుండటంతో శివరాత్రి వచ్చే భక్తులకు త్రాగునీరు, ఎండలో దర్శనానికి ఉన్నవాళ్లకి నీడను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం ఏ ఇబ్బంది లేకుండా కల్పిస్తామని ఆయన అన్నారు.శివరాత్రి మరియు రథోత్సవం రోజున ఏవైనా భక్తులకు సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఆయన కోరారు

## బోయినిపల్లి మండల హెడ్ క్వార్టర్స్ లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రచారం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 18):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో బీజేపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాల్కా కొమురయ్య, తరుపున ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా టీచర్స్ ఓటర్స్ ఐన ఉపాధ్యాయులను కలుసుకొని బీజేపీ అభ్యర్థి మాల్కా కొమురయ్య,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారిని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో టీచర్స్ ఏమ్మెల్సీ బోయినిపల్లి మండల ఇంచార్జీ పాలోజు రాజేంద్ర ప్రసాద్ (రాము), టీచర్స్ ఏమ్మెల్సీ మండల ప్రభారి మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ నరసింహ చారి, గ్రాడ్యూట్ ఏమ్మెల్సీ బూత్ ఇంచార్జీ మరియు మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు సారంపల్లి రాజు, పాల్గొనడం జరిగింది.

## ఏమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా బోయినిపల్లిలో ప్రచారం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 18):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి,కి మద్దతుగా బోయినిపల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి,కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అవగాహన సత్వర వైద్యంతో క్యాన్సర్ ను జయించవచ్చు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్





**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** సరైన అవగాహన, సత్వర వైద్యంతో క్యాన్సర్ ను జయించవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమాత్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. క్యాన్సర్ అవగాహన పైమద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు, బహిరంగ సభలో సినీ నటి, లైఫ్ ఎగెయిన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు గౌతమితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులను ఎదుర్కోవటం నేడు పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో 17 శాతం క్యాన్సర్ కు సంబంధించిన వేనన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి సంతకాలు చేసిన రెండు ఫైళ్లలో ఒకటి క్యాన్సర్ కు సంబంధించినది కాగా, మరొకటి ఆర్.బీ.ఎస్.కే. కు సంబంధించిన ఫైలు అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని గత ఏడాది నవంబర్ 14న ప్రక్రియ ప్రారంభించామన్నారు. నోరు, రొమ్ము,గర్భాశయ ముఖద్వారము ( సర్వైకల్ ) క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరు నెలల్లో 4.7 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 95 లక్షల మంది మాత్రమే ఈ పరీక్షలు చేయించుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల్లో అవగాహన లేకపోవడమే దీనికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. క్యాన్సర్లలో 63% నివారించుకోవచ్చు అని, మిగతా 37% జన్యుపరమైన కారణాల వలన నివారణ కష్టం అన్నారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 37 వేల మందికి నోటి, 26 వేల మందికి పైగా గర్భాశయ ముఖద్వారం, 25 వేల మంది రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి అన్నారు. ప్రారంభ దశలో గుర్తించగలిగితే క్యాన్సర్ ను జయించవచ్చని మంత్రి చెప్పారు. ఏడుగుండ్లపాడు గ్రామంలో 329 మందికి స్క్రీనింగ్ చేయగా 11 క్యాన్సర్ అనుమానత కేసులను గుర్తించామని, వీటిలో పది నోటికి సంబంధించినవి కాగా, ఒకటి రొమ్ముకు సంబంధించిన కేసు అని ఆయన తెలిపారు. అందుకే క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించాలనే విషయంపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.

**నాదీ క్యాన్సర్ బాధిత కుటుంబమే**

చివరి దశలో క్యాన్సర్ ఉందని తెలిశాక ఎంత డబ్బు ఖర్చుపెట్టినా ప్రయోజనం ఉండదని, అందుకే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. నా తల్లీ, అక్కా క్యాన్సర్ కారణంగా మరణించినందునే రాష్ట్రంలో ఏ ఒక్క మహిళా క్యాన్సర్ తో మరణించకూడదన్న లక్ష్యంతో దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకే మంత్రిగా మీ ముందుకు వచ్చానని ప్రకటించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునేందుకు మహిళలు మొహమాట పడుతున్నారన్నారు. క్యాన్సర్ ను జయించి ఈ వ్యాధిపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పిస్తున్న సినీనటి గౌతమి ని ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. క్యాన్సర్ పై అవగాహన, నివారణ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుండెపోటు వస్తే వారి ప్రాణాలు నిలిపేలా గంటలోపే వేసేలా రూ.45 వేల విలువైన ఇంజక్షన్లను కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు మంత్రి చెప్పారు. దీనికి సంబంధించిన స్టెమీ కార్యక్రమంలో భాగంగా 1968 మంది ప్రాణాలను కాపాడగలిగామన్నారు. క్యాన్సర్ అని తెలియగానే నిరాశ, నిస్పృహలోకి జారిపోవడం సరికాదని సినీనటి గౌతమి అన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురవుతున్న ఎన్నో పోరాటాలలో విజయం సాధిస్తున్న మీకు క్యాన్సర్ పైన విజయం సాధించడం పెద్ద కష్టమేమి కాదని ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. 25 ఏళ్ల క్రితం తన తల్లి చనిపోయారని, ఆ బాధలో ఉన్న తనకు మరో నాలుగేళ్లకే రొమ్ము గడ్డలు క్యాన్సర్ వచ్చిందని గౌతమి చెప్పారు. అప్పటికి తన కుమార్తె వయసు ఐదేళ్ల లోపేనని అన్నారు. తల్లిని కోల్పోయిన తాను ఆ బాధ తన బిడ్డకు రాకూడదని ధైర్యంతో క్యాన్సర్ కు వైద్యం చేయించుకున్నానని తెలిపారు. శరీరంలో ఏమాత్రం మార్పు కనిపించినా నిర్లక్ష్యం చేయొద్దని, పరీక్షలు చేయించుకోవడంలో సిగ్గు పడరాదని ఆమె అన్నారు. సకాలంలో పరీక్షలు, సత్వర వైద్యం, మనో ధైర్యంతో క్యాన్సర్ పై తాను విజయం సాధించాలని తెలిపారు. ఈ దిశగా వైద్య సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అదృష్టవంతులని ఆమె వ్యాఖ్యానించారు.జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 4,07,85,186 మంది 18 ఏళ్లు నిండిన ప్రజలు ఉన్నారని, వీరిలో 94,99,268 మందికి ఇప్పటివరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వీరిలో 37 వేలకు పైగా నోటి, 24 వేలకు పైగా రొమ్ము, 26 వేలకు పైగా గర్భాశయ ముఖ ద్వార అనుమానిత కేసులను గుర్తించామన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునే విషయంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు కూడా సహకరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు సహకరించాలని కోరారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవనశైలి మార్చుకుని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స పొందటం ద్వారా క్యాన్సర్ ను అధిగమించవచ్చని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేందుకు తమ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సత్య కుమార్ , సినీనటి గౌతమి, జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ నివారణకు అవసరమైన స్క్రీనింగ్ చేయించుకుంటామని స్థానికులతో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ దిశగా ఏర్పాటు చేసిన పాయింట్ వద్ద అతిథులు సెల్ఫీ దిగారు. గ్రామంలో స్క్రీనింగ్ నిర్వహణ శిబిరాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ కె.శ్యామల, మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, డి.ఎం.హెచ్.వో.టి.వెంకటేశ్వర్లు, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, ఆర్.బీ.ఎస్.కె.డి.పి.ఎం . డాక్టర్ భగీరధి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్థానిక సర్పంచ్ శిల్ప సౌందర్య, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 18:** భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని, తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి లేరని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దే అని నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ రజిత

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,18):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ రజిత, మంగళవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం, రక్తపోటు, మధుమేహం, టీబీ, లెప్రసి నివారణ వంటి కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, మాతా శిశు మరణాలు తగ్గించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో వైద్య అధికారిని ప్రియాంక, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ప్రజలు
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 -2-2025




















# భైరవకోనను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి చూపిస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

## శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భైరవకోనలోని శ్రీ త్రిముఖ దుర్గాంబ ఆలయాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం భైరవకోన ఆలయం ప్రాంతంలో శివరాత్రి ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో కనిగిరి డివిజన్ కు చెందిన డి.ఎస్.పి, ఆర్డీవో, ఆర్ అండ్ బి అధికారుల సమక్షంలో కిందిస్థాయి సిబ్బందికి తగు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్, నీటి వసతి, శానిటేషన్, ప్రయాణ సౌకర్యం వంటి వాటిపై ప్రత్యేకంగా అధికారులతో మాట్లాడించారు. భైరవకోన అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులతో రాబోయే రోజులలో భక్తులకు అన్ని వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా వచ్చే ప్రజలనే వీఐపీలుగా గుర్తించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివరాత్రి ఏర్పాటు పట్ల ప్రతి శాఖ నుండి ముగ్గురు చొప్పున టీమ్ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేయాలని తెలియజేశారు. అనంతరం ఆయన జలపాతాన్ని పరిశీలించి ఆయా ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ అధికారుల సైతం భక్తులకు అర్థమయ్యేలా భైరవకోనకు, సిద్దేశ్వరానికి, పామూరు నుంచి, కనిగిరి నుంచి బస్సు సర్వీసులు నడిపేలా వాటి సమయాలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి అధికారులు సైతం రోడ్డు మలుపు ప్రాంతాలను గుర్తించి ప్రమాద సూచికలు తెలియజేయాలని వారు అన్నారు. భక్తులే మనకు దేవుళ్ళని అలాంటి భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అశ్రద్ధ చూపించరాదని అలా చేస్తే అటువంటి వారిపై చర్యలు ఉంటాయన్నారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి కాలభైరవుడ్ని, శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకశిలలో నిర్మితమైన శివాలయాలను సైతం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాల గోడపత్రికను దేవస్థానం ఈవో వంశీకృష్ణారెడ్డి, అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ శివరాత్రి ఉత్సవాల సమీక్షలో కనిగిరి సబ్ డివిజన్, రెవెన్యూ డివిజన్, రోడ్లు భవనాల శాఖ, దేవాదాయ శాఖ, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ వంటి శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం,ఆశీర్వచనం అందజేసిన అర్చకులు

అస్త్రం ప్రతినిధి వేములవాడ:తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ,ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,ఆలయ అర్చకులు,అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు..

**ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరా**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు..ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు..

**మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి**

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏ ఈ ఓ బ్రహ్మన్న శ్రీనివాస్,అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న చందు, మామిడిపల్లి శరత్,వెంకన్న తదితరులు ఉన్నారు..



7

సామాన్యుడి ఆయుధం
ప్రజలు అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం 19 -2-2025




## రైతు సేవా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా వి. మాడుగుల పశు వైద్యశాల సహాయ సంచాలకులు వి చిట్టి నాయుడు చీడికాడ మండలం లోని అర్జునగిరి, తురువోలు రైతు సేవా కేంద్రాల ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .ప్రస్తుతం జరుతున్న 21వ పశు గణన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులు పరిశీలించారు.ప్రస్తుతం జరుగుతున్న 21వ పశు గణన కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎన్ని ఇళ్లకు సర్వే పూర్తి చేశారు, ఇంకా ఎన్ని ఇళ్లకు సర్వే చేయాలి, దానికి గాను ఏ విధంగా కార్యాచరణ సిద్ధం చేసుకున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామం లో సర్వే చేసిన ఇళ్లను సందర్శించి డేటా సరిగా తీసుకున్నది లేనిదీ పరిశీలించారు.ఇప్పటివరకు మండలంలో 50 % ఆవులు, గేదెలు 70% గొర్రెలు, మేకలు గణన పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్జునగిరి, తురువోలు పశు సంవర్ధక సహాయకులు గంగునాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం స్పందించకుంటే

# చెల్లించక తప్పదు భారీ మూల్యం



**ప్రధాన రహదారిపై యంత్రాలు!**

**ఆదమరిస్తే ఆసుపత్రి పాలు?**

**స్పందించని అధికారులు?**

**భయం గుప్పెట్లో ప్రయాణికులు?**

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** ప్రధాన రహదారిపై యంత్రాలను నిలిపి ఉంచడంతో ఏమాత్రం ఆడమర్చిన ఆసుపత్రిలో చేరక తప్పదు. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన సంఘటనలు లేకపోలేదు. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారిపై వాహనాలు నిలుపుతున్న సంబంధిత అధికారులు కానీ పంచాయతీ రెవెన్యూ సిబ్బంది సైతం స్పందించకపోవడం గమనార్హం. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని చోడవరం చీడికాడ ప్రధాన రహదారిలోని వరాహపురం గ్రామ మధ్యలో గల ప్రధాన రహదారికి ఇరువైపులా భవన నిర్మాణాలకు కాంక్రీట్ కలిపే యంత్రాలను నిలిపి ఉంచుతున్నారు. సాయంత్రం అయితే చాలు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఉంచడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇదే కాకుండా వాహనాలకు వెలుగు తక్కువగా ఉంటే ఎదురుగా వస్తున్న వాహనం తాలూకా వెలుగులు కళ్లపై పడి పక్కన నిలిపి ఉంచిన యంత్రాలకు ఢీకొన్న సంఘటనలు లేకపోలేదు. స్వల్ప గాయాలతో పలువురు బయటపడిన కొంతమంది ఆసుపత్రిలో చేరి చికిత్సలు పొందారని ఈ ప్రాంతీయులు పలువురు తెలుపుతున్నారు. ప్రధాన రహదారి పై రాత్రులు ఎటువంటి వాహనాలు నిలుపుదల చేయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఇటువంటి యంత్రాలను ఖాళీ ప్రదేశంలో నిలిపి ఉంచకుండా రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల ఈ రహదారి గుండా కొత్తగా ప్రయాణించేవారు వాహనాలు అదుపు చేయలేక ప్రమాదాల బారిన పడే అవకాశాలే అధికంగా ఉన్నాయి. గ్రామంలో సుమారు పదుల కొలది ఇటువంటి యంత్రాలు వరాహపురం నుండి చోడవరం వైపు వెళ్లే మార్గంలో నిలిపి ఉంచుతున్నారు. ఉదయాన్నే పొగ మంచు వల్ల వాహన దారులకు ఈ యంత్రాలు కనిపించడం లేదని, వాటికి లైట్లు ఏమీ లేకపోవడం, రేడియం స్టిక్కర్లు లేకపోవడంతో వాహనాలపై వచ్చే వారికి కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంతున్నాయనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. వాహనాలను ప్రధాన రహదారిపై కాకుండా ఖాళీ స్థలాల్లో నిలిపి ఉంచాలని నిబంధనలు ఉన్నాయి. కానీ వాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల వాహనాలు తప్పుకునే వీలు లేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు కొన్ని అయితే అతివేగంగా వచ్చి ప్రమాదాల బారిన పడుతున్న సంఘటన మరికొన్ని ఇంత జరుగుతున్నా సంబంధిత యంత్రాంగం స్పందించకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఆర్ అండ్ బి, పోలీస్ ,రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు స్పందించి ఈ యంత్రాలను రోడ్డుపై కాకుండా యజమానుల ఖాళీ స్థలాల్లో నిలిపి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీనివాసరావుని ఫోనులో సంప్రదించగా సమస్య తన దృష్టికి రాలేదని అయితే ఆ గ్రామంలో ఉన్న రెవెన్యూ పంచాయతీ అధికారులు పరిష్కరించాలని లేనిపక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. తాను అధికారులకు తెలియజేయడం జరుగుతుందని వాహనాలు రోడ్డుపై నిలిపించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పేరులోనే వరం గ్రామమంతా దోమలమయం

## చోడవరం ప్రధాన రహదారి పై ప్రవహిస్తున్న మురుగునీరు, వ్యర్థాలు.

## దోమలు, అంటువ్యాధులతో సహవాసం చేస్తున్న ప్రజానీకం.

## నిద్రమత్తు నటిస్తున్న పంచాయితీ, రెవెన్యూ అధికారులు




**చోడవరం అస్త్రం ప్రతినిధి:** పేరులోనే వరం, నాలుగు ప్రాంతాలకు ప్రధాన కేంద్రం గ్రామమంతా దోమలమయం ఇది అనకాపల్లి జిల్లా చోడవరం గ్రామంలో నెలకొన్న దుస్థితి. అనకాపల్లి విశాఖ నర్సీపట్నం పాడేరు వంటి ప్రధాన కేంద్రాలకు మధ్యలో ఉన్న గ్రామం ఎంతో పరిశుభ్రంగా ఉంటుంది అనుకుంటే పొరపాటే. అధికారుల నిర్లక్ష్యము లేక పాలకుల వైఫల్యమో కానీ గ్రామం అపారిసిద్దంతో తాండవిస్తోందనక తప్పదు. ఇటు విశాఖ వెళ్లాలన్న అటు అనకాపల్లి వెళ్లాను అన్న నర్సీపట్నం పాడేరు ప్రాంతాలకు వెళ్లాలన్న చోడవరం ప్రధాన కేంద్రంగా మారింది కానీ గ్రామం అంతా ఆదాయంతో అధిక అవకాశాలు లభించే వీలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనకడుగు వేస్తుందనక తప్పదు. చోడవరం రత్నం రెస్టారెంట్, సంజీవని ఆసుపత్రి ల నుండి వదులుతున్న మురుగునీరు బి.ఎన్ రోడ్డు ప్రధాన రహదారిపై ఏరులై ప్రవహిస్తోంది. వీటిని అరికట్టాల్సిన పంచాయితీ, ప్రజారోగ్యశాఖ, రెవెన్యూ అధికారులు నిద్రమత్తు నటిస్తూ చూసి చూడలేనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆసుపత్రి వ్యర్థాలు, మురుగునీరుతో దోమలు, వైరస్ క్రిములతో స్థానిక ప్రజానీకం సహవాసం చేస్తూ పలు అంటు వ్యాధులకు గురికావలసి వస్తోందని మహిళ, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. స్థానిక ప్రైవేటు ఆసుపత్రుల వ్యర్థాలు తరలించేందుకు ఆయా యాజమాన్యాలు, వైద్యులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రజారోగ్యం కుంటుపడుతోంది. రత్నం రెస్టారెంట్లో వ్యర్థాలు మురుగునీరు రోడ్లపై యదేచ్ఛగా ప్రవహిస్తుండడంతో దుర్వాసన, దోమలు, వైరస్ క్రిములు వ్యాప్తి చెంది ప్రజారోగ్యం క్షీణిస్తోంది. పబ్లిక్ శానిటేషన్, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు నిర్లక్ష్యంతో రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను రెస్టారెంట్ లో ప్రజలకు సరఫరా చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులు, రెస్టారెంట్లు ఇచ్చే లంచాలతో ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలు నానా రోగాల బారిన పడుతున్నారు. దీనిపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తక్షణమే తగిన శ్రద్ధ తీసుకొని ప్రజారోగ్యాన్నిపరిరక్షించాల్సిందిగా సిపిఐ ప్రజా మహిళ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రోడ్లపై రత్నం రెస్టారెంట్ మురుగునీరు సంజీవని, వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల వ్యర్థాలను తక్షణమే తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నారు.

# కోరెడ్ల విజయ గౌరిని గెలిపించండి



**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లోఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ఎల్.సి గా యూటీఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల.విజయ గౌరీనీ మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం,మహిళ సంఘం, సీఐటీయూ నాయకులు మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొర్రా. త్రినాధ్ మాట్లాడుతూ వృత్తిలో భాగంగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో అగ్ర నాయకులుగా పనిచేస్తూ విద్యారంగంపై అవిరల కృషి చేస్తున్న కోరెడ్ల.విజయ గౌరీ విశాఖ విజయనగరం శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని,స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిఉద్యోగ,ఉపాధ్యాయ హక్కుల కోసం మన తరపున గొంతు విప్పి ప్రశ్నించడం కోసం ఈ ఎన్నికల్లో యూటీఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థిగా నిలబడుతున్నారన్నారు,మొదటిసారిగా ఉత్తరాంధ్ర నుంచి ఒక మహిళను శాసన మండలికి పంపించే అవకాశం మనకు వచ్చిందని, రాజకీయ పార్టీల సహకారంతో గెలిచినవారు ఆ రాజకీయ పార్టీల కోసము లేదా అధికార పార్టీతో అంట కాగుతారుతప్ప కనీసం వారిని నమ్ముకున్నఉపాధ్యాయ,అధ్యాపక వర్గానికి న్యాయం చేసింది లేదు,ధన బలంతో గెలిచిన వాళ్లు వారి ఆస్తులు సంస్థల పెంపు కోసమే పని చేశారు తప్ప మన కోసం చేసింది లేదు, చివరకు ప్రైవేటు సంస్థల తరఫున గెలిచిన వారైనా ఆ ప్రైవేటు సంస్థలలో పనిచేసే టీచర్లు గానీ ఉద్యోగుల కోసం గానీ, చేసింది ఏమీ లేదని,నీతి నిజాయితీకి మరో పేరు అయిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ లు మాత్రమే మన అందరి తరపున నికారంగా నిలబడ్డారు, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై శాసనమండలిలో వారు మాత్రమే గల మెత్తారు, మన పోరాటాలకు అండగా నిలబడుతున్నారు,మన కష్టసుఖాల్లోపాలుపంచుకుంటున్నారూ,ప్రస్తుతం పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ గౌరీ కూడా మన తరపున నిలబడతారు, మన సమస్యలపై ప్రశ్నిస్తారు,మన పోరాటాలకు తోడుగా ఉంటారు, ఉద్యమ నేపథ్యం ఉన్న విజయ గౌరీ గెలుపు పొందితే మన అందరి ప్రతినిధిగా ప్రభుత్వ ప్రైవేటు అని తేడా లేకుండా అందరి సమస్యల పైన కృషి చేస్తారని,విద్యావంతులైన ఉపాధ్యాయ,ఉద్యోగ అధ్యాపక మేధావులు ఆలోచించి మొదటి ప్రాధాన్యతగా కోరెడ్ల విజయ గౌరీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఎం శ్రీను, ఎస్.గాసిరామ్ దొర,ఎస్. ఈశ్వరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# జి కొత్తపల్లిలో అగ్నిప్రమాదం

## పది ఎకరాల జీడి తోటలు దగ్ధం

## పరామర్శించిన సర్పంచ్

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మండలంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు పది ఎకరాల జీడి తోటలు దగ్ధం కాగా సుమారు లక్ష రూపాయల ఆస్థి నష్టం సంభవించింది. సంఘటనకు సంబంధించి కొత్తపల్లి సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొల్లి అప్పలనాయుడు, అడిగర్ల సత్యం, బొడ్డు సన్నీ బాబు, జాగారపు సూర్యనారాయణలకు చెందిన జీడి తోటలు పూత దశలో ఉన్నాయన్నారు. మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవసత్తు మంటలు చెలరేగి జీడి తోటలు దగ్ధం కాగా పూత మాడిపోయిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే చోడవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్ని మాపక శాఖ హెడ్ కానిస్టేబుల్ సిరికి ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారన్నారు. బాధితులను పరామర్శించి తమకు జరిగిన నష్టాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.



8
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 19 -2-2025

# అందాలకోనాం దుర్గంధ భరితం!!!



లీకులు అవుతున్న కుళాయిలు!?

పూడుకుపోయిన డ్రైనేజీలు ???

పారని మురుగునీరు??

స్పందించని అధికారులు???





**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మేడి పండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులు ఉండు అనే నానుడికి ఏమాత్రం తీసుకొని విధంగా ఒక పర్యాటక కేంద్రం తయారైందంటే ఆశ్చర్యపోక తప్పదు. పాలకుల నిర్లక్ష్యమో లేక అధికారుల వైఫల్యమో కానీ వెరసి గ్రామస్తులకు శాపంగా మారింది. జలాశయం ఉండంతోపాటు చుట్టూ కొండలు జీడి తోటలు జలపాతాలు పక్షుల కిలకిల రాగాల ధ్వనులు వినిపిస్తుండడంతో ప్రకృతి ప్రేమికులను ఈ ప్రాంత ప్రకృతి కట్టిపడేస్తుంది. దీంతో ఈ ప్రాంతాన్ని చూసి ప్రకృతి అందాలను ఆహ్వాదించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తారు. కానీ ఇంటి పేరు కస్తూరి వారు ఇంట్లో గబ్బిలాల కంపు అనే చందంగా పర్యాటక పరంగా పేరుగాంచిన ఈ ప్రాంతం పర్యాటకులకు దుర్గంధాన్ని అందిస్తూ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల వైఫల్యం పర్యాటకులకు ఇట్టే తెలియజేస్తుందంటే ఆశ్చర్యపోక తప్పదు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పేరు చెబితే ఉత్తరాంధ్రలో తెలియని వారు ఉండరు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో సినిమాల చిత్రీకరణ సైతం జరుగుతుండడంతో ఇతర రాష్ట్రాల నుండి సైతం పర్యాటకులు తరలివస్తున్నారు. ఇంతలా ఆదరణ లభిస్తున్నప్పటికీ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గ్రామం అంతా దుర్గంధ భరితంగా మారి ప్రశాంతమైన వాతావరణానికి దుర్గమ్మ వాసన కూడా పర్యాటకులకు నిరాస మిగులుస్తోందనక తప్పదు. గ్రామంలో డ్రైనేజీల పరిశు భ్రంగా లేకపోవడం, ఉన్న వాటిని పరిశు భ్రపరచకపోవడంతో ఎక్కడ మురుగునీరు అక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. ఇదే కాకుండా కొన్నిచోట్ల సిమెంట్ రోడ్ల నిర్మించిన అధికారులు పాలకులు వాటికి డ్రైనేజీ నిర్మించకపోవడంతో రోడ్డంతా వాడకం నీటితో నిండిపోయి అపరిశుభ్రంగా మారుతుంది. కొన్నిచోట్ల తాగునీరు పైపులు లీకులు కావడంతో మురుగునీరు కలుసితమై అదే నీరు సరఫరా జరుగుతుందనే అభిప్రాయాలు లేకపోలేదు. పంచాయతీకి ప్రతి ఏడాది ఆసీల రూపేనా, దుకాణాల సముదాయంగా ఆదాయం సమకూర్తూనే ఉంది. ఇదే కాకుండా పంచాయతీకి ప్రభుత్వ నిధులు కేటాయిస్తున్న పంచాయతీ పారిశుధ్యం మెరుగుపై చర్యలు చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ పారిశుధ్యం పై దృష్టి సారించి, డ్రైనేజీలు లేని చోట డ్రైనేజీలు నిర్మించి, పైపులైన్లు లీకేజీ లేకుండా చూడాలని, గ్రామమంత పరిశుభ్రంగా ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పిల్లల సంరక్షణ విద్యార్థి పై శిక్షణా తరగతులు

### సీడీపీఓ పీ. విజయకుమారి.

**కొయ్యురు :అస్త్రం ప్రతినిధి :** పిల్లల సంరక్షణ విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక సీడీపీఓ విజయ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 18 నుండి25 వరకు ఈసీసీఈ ఎర్లీ చైల్డ్హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ మీద అంగన్వాడి కార్యకర్తలకు .జీ హెచ్ ఏస్ కొయ్యూరు లో శిక్షణ తరగతులు జరుగున్నవని,మొదటిరోకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో(సాల్ట్ ) శిక్షణ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ రాంబాబు సీడీపీఓ పీ.విజయ కుమారి డి ఆర్ పీ,రిసోర్స్ పర్సన్ అయిన ఐ వి వి సురేష్ కుమార్ వి.తలుపులు ఉపాధ్యాయులు ఐ సి డి ఏస్ సూపర్వైజర్ కొండమ్మ ,మహాలక్ష్మి ,బాలమణి , సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్,డి ఈ ఓ భాను బీపీసీ శేఖర్ 80 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని అంగన్వాడి టీచర్లకు సలహాలు సూచనలు అందించారు. సాల్ట్ ప్రోగ్రాం పైపిల్లలో 5 రకాల అభివృద్ధి స్థాయి ల గురించి పూర్తి శిక్షణ అందించారు.

## జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** ముంచంగిపుట్టు ఆశ్రమ పాఠశాల బాలురు 1 లో "జ్ఞాన జ్యోతి 6రోజులు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు విద్యార్థుల ప్రగతికి మూలం అని వారికి ఆటపాటలతో విద్యా బోధన చేస్తే విద్యార్థులు మంచి ప్రగతి సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమమునకు మండల విద్యాశాఖ అధికారి కె కృష్ణమూర్తి రత్నకుమార్, ఐసిడిఎస్ పిఓ వరహాలమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు. ప్రీస్కూల్ విద్య బలోపేతం చేయడం,కృత్యాదార బోధన అందించడం శారీరక అభివృద్ధి,మేధో అభివృద్ధి బాషా భివృద్ధి,నైతిక అభివృద్ధిని నేర్పించాలని ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమానికి బుంగ పు ట్టు, కగ్రి ముక్కిపుట్టు, కిలగాడ వనబసింగి, ముంచంగిపుట్టు సెక్టార్ల నుండి 87 మంది అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా ఆర్ పుండరీ, కే మల్లికార్జున,జి రామచంద్రుడు, పాల్గొన్నారు.

## మంచినీటి బోరుకు శంకుస్థాపన

**హుకుంపేట, అస్త్రం ప్రతినిధి :** హుకుంపేట మండల పరిధిలోని తీగలవలస పంచాయతీ బసలంబంధ గ్రామంలో లయ సమస్థ ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సమస్య ఉందని గుర్తించి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి లయ సమస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి ఈశ్వరరావుతీసుకెళ్లడంతో ఈ గ్రామానికి ఆరు లక్షల రూపాయల పిఆర్ నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా బోరు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పి.బెసు,లయ సంస్థ కో ఆర్డినేటర్ బి. సింహాచలం,బి మోహన్, కె. కామరాజు, ఎస్.సూరిబాబు,గ్రామస్థులు పి.అర్జున్,కె.జైరాం,పి. బొంజుబాబు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి ఫార్మా రిజిస్ట్రీ



**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రెవెన్యూ వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో దేశంలో అలాగే మన మండలంలో ఉండే ప్రతి రైతుకి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను (ఐడి) ఇవ్వాలని నిర్ణయించి ఫార్మర్ రిజిస్ట్రీ అనే ఒక కొత్త పోర్టల్ ను అందించడం జరిగింది. ఈ గుర్తింపు సంఖ్య (ఐ డి) వ్యవసాయం చేసే రైతులు అందరికీ ఇవ్వబడుతుంది. ఈ ప్రక్రియ రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ, ఉద్యాన సహాయకుల ద్వారా గుర్తించి నమోదు చేయడం జరుగుతుంది. భూమి కలిగియున్న ప్రతి రైతుకు ఈ గుర్తింపు సంఖ్య అవసరం. ప్రభుత్వ రాయితీలు గాని సహాయము గాని పొందాలంటే ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరి. గుర్తించే విధానం భూమి కలిగిన ప్రతి రైతు తనకు ఏ సర్వే నెంబర్ లో భూమి ఉన్నదో తెలియజేసే 1 బి లేదా పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు , ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ ను తీసుకొని రైతు సేవా కేంద్రానికి రైతు వెళ్లినట్లయితే అక్కడ వ్యవసాయ ఉద్యాన సహాయకులు నమోదు చేసి గుర్తింపు సంఖ్యను తమ మొబైల్ కు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు గమనించవలసిన విషయం ఏమిటంటే రైతు యొక్క ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింకు తప్పనిసరి, అలాగే భూమి వెబ్ ల్యాండ్ లో ఆధార్ నెంబర్ లింక్ తప్పనిసరి, అలాగే ఆధార్ కార్డులో ఉన్న పేరు భూమి హక్కు పత్రంపై ఉన్న పేరు ఒకటిగా ఉన్నప్పుడు మాత్రమే గుర్తింపు సంఖ్య నమోదు అవుతుంది. అలా లేనప్పుడు ఆ నమోదు చేసిన వివరములు రెవెన్యూ శాఖలో ఉండే రెవెన్యూ అధికారులకు బదిలీ అవుతుంది. రైతులు వారి గ్రామ రెవెన్యూ అధికారి వారి ద్వారా దానిని సరి చేయించుకున్న తర్వాత గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ విషయమై మండల స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులకు విధివిధానాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మండల తహసిల్దారు మండల వ్యవసాయ అధికారి వారి పర్యవేక్షణలో గ్రామస్థాయిలో నిర్వహించడ జరుగుతుంది. ఈ నమోదు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని గుర్తింపు నెంబర్ను పొంది ప్రభుత్వం అందించే సహాయాన్ని గాని రైతుల్ని గాని పొందడానికి సిద్ధం కాగలరని కోరడమైనది. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల తహసిల్దారుమండల వ్యవసాయ అధికారి పనసపుట్టు, సర్పంచ్ జనం నోయిన ,తహసీల్దారు ఆర్ వి ఎస్ నరసమ్మ ,మండల వ్యవసాయధికారి, ఎమ్ శ్రీనివాస బాబు, వి హెచ్ ఏ కే మోహన్, గ్రామ పెద్దలు, తిరుపతి రావు పాల్గొన్నారు.

## బొర్రా గుహలో పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

పట్టించు కొని టూరిజాం శాఖ

గోస్తని లో కలుషితం అవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు.

స్థానికులకు పొంచి ఉన్న ఆరోగ్య సమస్యలు.

పంచాయతీకి నిధులు మంజూరుకు పర్యటక శాఖ వెనకడుగు.



**అనంతగిరి,అస్త్రం ప్రతినిధి :** అనంతగిరి మండలంలో దేశ, రాష్ట్ర, నలుమూలలనుండి పర్యాటకులు భారీగా తరలి వచ్చి తిలకిస్తున్న బొర్రా గుహలు ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలతో ఇప్పుడు దర్శన మిస్తుందని స్థానిక సర్పంచ్ జన్ని అప్పారావు ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఏపీ టూరిజం శాఖ అధికారులు బొర్రా గుహలో వచ్చే ఆదాయాన్ని మాత్రమే చూస్తున్నారని, పరిసరాల ప్రాంతాన్ని చూడటం లేదన్నారు. బొర్రా గుహలు ఒక్కటే పరిశుభ్రంగా ఉంచి బయట పరిసరాల ప్రాంతమంతా వదిలి వేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో బొర్రా గుహలు పరిసరాల ప్రాంతమంతా ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో, దుర్వాసనతో నిండిపోయిందన్నారు. పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు గోస్తని నదిలో కలుషితమై నిత్యం నిరును వినియోగిస్తున్న జీవరాసులు గిరిజన ప్రజల ఆరోగ్యం ఉనికి దెబ్బ పడే అవకాశం ఉందని వారు తెలిపారు. పర్యటక శాఖ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఇవ్వవలసిన ఇరువై శాతం వాట నిధులను సక్రమంగా ఇవ్వకుండా వెనకడుగు వేయడం వల్ల నేడు పారిశు ధ్య కార్మికులకు జీతలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రానున్న రోజుల్లో పర్యటక శాఖ మరింతగా దిగజారితే బొర్రా గుహలును గ్రామ పంచాయతీ తీర్మానంతో గ్రామప్రజలు స్వచ్ఛందంగా నడిపించి ప్రభుత్వానికి ట్యాక్స్ రూపం లో గ్రామ పంచాయతీ చెల్లిస్తుందని వారు తెలిపారు.

## ముమ్మరంగా పిడిఎఫ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలతో పీడీఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీ విజయాన్ని కాంక్షిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కార్య దర్శి బి.రాజా ఆధ్వర్యంలో దేవరాపల్లిప్రభుత్వ జూనియర్ కళాశాల,ముషిడి పల్లి ఏ.కొత్తపల్లి, ఎం.అలమండ, వేచలం, పెదనందిపల్లి, కాశీపురం, కస్తూర్బా బాలికల విద్యాలయానికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని గుర్తించి శాసన మండలిలో ప్రాతినిధ్యం వహించడానికి కల్పించిన అవకాశాన్ని కోరెడ్ల విజయ గౌరీ లాంటి పీడీఫ్ అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా సద్వినియోగం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లా ఉద్యమరాలు వి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ పీడీఫ్ అభ్యర్థి విజయ గౌరీకి మొదటి ప్రాధాన్యతా ఓటు గెలిపించాలని కోరారు. దేవరాపల్లి యుటిఎఫ్ అధ్యక్షులు పెద్దాడ వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యమాలే ఊపిరిగా ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కుల కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పీడీఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దొగ్గ శ్రీనివాస్, వేచలపు నాగేశ్వరరావు, కోరతం క్రిష్ణ, ప్రకాశ్ పాల్గొన్నారు.

9
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 19 -2-2025

# రక్తదానం చేయండి -ప్రాణాలను కాపాడండి : అల్లూరి జిల్లా కలెక్టర్





**అల్లూరి జిల్లారంపచోడవరం, అస్త్రం ప్రతినిధి :** ఏజెన్సీలోని యువతి యువకులు విరివిగా రక్తదానం చేయలని అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం క్యాంపుకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులకు అత్యవసర సమయంలో రక్తం కావలసి ఉన్నప్పుడు రోగులకు రక్తం ఇచ్చే విధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఆయన అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి 11 ఈ మండలాలలో 2560 యూనిట్లు రక్తదాతలు రక్తం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. యువతి యువకులు ఎవరైనా అహుత్సాహికులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఆయన అన్నారు. రక్త దాతలు అపోహలకు తావు లేకుండా రక్తదానం చేయాలని ఆయన అన్నారు. ఈనెల 19వ తారీకున అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తవుతుందని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బాల్య వివాహాలు, సికిల్ సెల్ ఎనీమియా, గంజాయి నివారణపై అవగాహన కల్పించి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం మండలం రంప గ్రామంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 45 మంది వృద్ధులకు రగ్గులు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 19వ తారీకు బుధవారం చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోను యువతి యువకులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి నిరుపేద గిరిజనుల ప్రాణాలు అత్యవసర సమయంలో కాపాడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు బొర్ర. నాగరాజు, జిల్లా వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి. గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు, మర్లమని, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. వసుధ,, డాక్టర్ యం.స్పందన, సిబ్బంది సత్తిబాబు, పండు పాల్గొన్నారు.



## రాజుల బాబు పండగలో విలువిద్యకు ప్రాధాన్యం

**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి:** మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయ టు పరిధిలోని దుచ్చరపాలెం గ్రామంలో అంగరంగ వైభవంగా రాజుల బాబు పండగను గ్రామస్తులు నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే రాజుల బాబు పండగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విలువిద్య పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేసి ప్రోత్సహించారు. ఈ పోటీలలో సాగిన బాలయ్య పడాలల్ ప్రథమ బహుమతి పొందగా రెండవ బహుమతి సాగిన లక్ష్మణ్ మూడో బహుమతి వంతల సోమరాజు గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ఎస్వీసీబీ కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగిన పుష్పకుమారి,గ్రామ పెద్ద సాగిన రామరాజు పడాల్ మరియు వార్డ్ మెంబర్ సాగిన జోగి పడాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

### పలు గ్రామాలలో ఎంపీడీవో సుడిగాలి పర్యటన



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని వాకపల్లి, కలిగొట్ల,తిమిరాం, బోయిలకింతాడ గ్రామాలను ఎంపీడీవోఎం.వి. సువర్ణరాజు మంగళవారం సుడిగాలిలా పర్యటించారు.ఆయా పంచాయతీల్లో ఉన్న చెత్త నుంచి సంపదతయారీ కేంద్రం, హెల్త్ సెంటర్లు, సచివాలయాలు,ఉపాధి హామీ పనుల తీరును పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది. పనితీరును పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పారిశు ధ్యానికి సంబంధించిన విషయాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పి.వి.పి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎం ఎల్ సి ఎన్నికలు నిర్వహించండి : డి ఆర్ ఓ.కె. పద్మలత



పాడేరు అస్త్రం ప్రతినిధి : ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. కె. పద్మలత పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం. ఎల్.సి. ఎన్నికలపై పి. ఓలకు, ఎపి ఓలకు పోలింగ్ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. బ్యాలెట్ బాక్సులు నిర్వహణ, సీలు వేయడం, బాలెట్ పత్రాలు వినియోగంపై అవగాహన కల్పించారు. డిస్ట్రిబూషన్ కేంద్రం నుండి సేకరించిన పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉన్నవి లేనివి ముందుగానే సరిచూసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి లోకేష్, మాస్టర్ ట్రైనర్ చెల్లయ్య, సూపరిండెంట్ సి.హెచ్. తిరుమల రావు,పి ఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.





## శిక్షకుల ఆధ్వర్యంలో పాడేరులో జీవామృతాల తయారీ

**పాడేరు,అస్త్రం ప్రతినిధి:** పాడేరు డివిజన్ మాస్టర్ శిక్షకులు జగదంబ ఆధ్వర్యంలో పాడేరు ఓం శాంతి వద్ద 200 లీటర్ల జీవామృతం, 100 కేజీల ఘన జీవామృతం తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంటి జగదంబ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఇటీవల కాలంలో పంటలకు రసాయన ఎరువుల వాడకం వలన పోషక లోపంతో నాణ్యత లేని దిగుబడి కారణం చేత ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా కొరకు సహజ ఎరువులను తయారీ చేయటం జరిగిందన్నారు. దీని వలన రసాయన ఎరువులు వాడకుండా తక్కువ ఖర్చుతో అధిక పోషకాలను పొందవచ్చునని రైతులకు ఆమె అవగాహన కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ ఎరువులు రైతులకు నిత్యం ఎన్పిఎం షాపులో అందుబాటులో ఉంటాయని దీన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. మాస్టర్ శిక్షకులు జగదాంబ,ఆర్ వైఎస్ ఎస్ టీంతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు ప్రారంభం





**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి -1 బి పడాల్ దాసు ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆరు రోజులు పాటు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంఈఓ పడాల్ దాసు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ- 2 వి ఉషారాణి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులోనే మంచి అలవాటు నేర్పించడం, విద్యా విధానాలు, క్రమశిక్షణ నేర్పించడంపై అంగన్వాడి కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. పిల్లలకు యోగ అలవాటు చేయడం వలన మంచి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వి. మంగతాయారు, డిఆర్పిలు కె. సుభాష్ చంద్ర, కె. సుధాకర్, ఆదిలక్ష్మి, ఎన్. కళ్యాణి, ఎంఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళకు న్యాయం జరిగే నా??!!

**23వ రోజుకి చేరిన మహిళా న్యాయ పోరాట దీక్ష**

**ఆదివాసి చట్టాలపై అధికారులకు ఏమాత్రం అవగాహన లేధా ??**

**బినామీలు,దళారీల చేతిలో మోసపోయిన గిరిజన మహిళ**

**అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల ఉదాసీనత!!!**






**అల్లూరి/ హుకుంపేట అస్త్రం ప్రతినిధి:** తనకు జరిగిన అన్యాయం కోసం చంటి బిడ్డతో 23 రోజులుగా ఆదివాసి మహిళ చేస్తున్న న్యాయ పోరాట దీక్షకు న్యాయం జరుగుతుందా అన్నది అంత చిక్కని ప్రశ్నగా అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలో బినామీల చేతుల్లో మోసపోయిన గంపరాయి బాలప్రభ చేస్తున్న న్యాయ పోరాటానికి వాస్తవం ఎంత?అవాస్తవం ఎంత అనేది ఒక్కసారి పరిశీలిస్తే బాలప్రభ తండ్రి గంపరాయి దామోదర్ 1980 లో లలిత అనే ఒక గిరిజనేతర మహిళా దగ్గర కొనుగోలు చేశారు. అనంతరం తన కుమార్తె అయిన బాలప్రభకు ఆస్తి పంపకాల్లో భాగంగా వాటగా దామోదర్ ఇచ్చారు.ఆ స్థలాన్ని తన సోదరుడైన చంద్రమౌళి, గిరిజనేతరుడైనా తమిళనాడు కు చెందిన మహ్మమద్ ఆలీ కి 11లక్షల రూపాయలకు విక్రయించారు. విషయం తెలుసుకొన్న బాలప్రభ ఈ భూమి నాదీ,ఇక్కడ నిర్మాణం చేపట్టడానికి వీల్లేదని ఆలీని పలుమార్లు తెలిపి అడ్డుకున్నా వాటినీ ఏ మాత్రం పట్టించుకోకుండా అలీ కొంతమంది గిరిజన దళారులను ఏర్పరచుకొని, కిముడు గణేష్ అనే గిరిజనుడికి బినామిగా పెట్టుకొని, దౌర్జన్యంగా నిర్మాణం చేపట్టారు. అప్పుడే అధికారులకు బాలప్రభ పిర్యాదు చేసింది.అదే క్రమంలో మహమ్మద్ అలీ చేపడుతున్న నిర్మాణం అక్రమమని. ఇది ప్రభుత్వ స్థలం అని,నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని,అక్రమధారులపై ఎల్టీఆర్ కేసు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని 2020లో ఆదివాసి గిరిజన సంఘం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది,సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్ కి అప్పట్లో పిర్యాదు కూడా చేశారు.ఓర్చుకోలేని బినామీ గణేష్,గిరిజనసంఘ నాయకులైనా తాపుల క్రిష్ణ రావు పై దాడికి తెగబడ్డారు. పోలీసు కేసులు కూడానమోదైంది. రెవెన్యు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం పూర్తి చేశారు.దీంతో మహ్మద్ ఆలీ ఆగమేఘాలుగా స్పందించి కొంతమంది గిరిజన(దళారీలను ) మధ్యవర్తులను కూడగట్టుకొని ప్రలోభాలకు గురిచేసి, పెద్ద ఎత్తున పైరవీలు సాగించారు.స్థానిక సర్పంచ్ వెంకటపూర్ణిమ, వైసీపీ సీనియర్ నాయకురాలు కొర్ర కాసులమ్మ అండదండలతో మరో కొత్త డ్రామాకు తెర తీశారు. మహమ్మద్ అలీ.ఎట్టి పరిస్థితుల్లోనూ గిరిజనేతరుడైనా మహ్మద్ ఆలీ కి భూమి కట్టబెట్టడానికి తీవ్ర ప్రయత్నాలు బినామీ లు సాగించారు.అందులో భాగంగా పీసా చట్టాన్ని తుంగలో తొక్కి,అప్పటి పీసా కమిటీతో లోపాయికార ఒప్పందం కుదుర్చుకుని,చంద్రమౌళి వద్దనుండి కొనుకొన్నా భూమిని, అలీకి బినామిగా ఉన్న గణేష్ కుమారుడు కె సంతోష్ కుమార్ కు అమ్మి నట్టుగా కొత్తగా కాగితాలు సృష్టించారు.నాటి పెసా కమిటీ ఉపఅధ్యక్షుల సంతకంతో పాటు మోర్(స్టాంప్) కూడా వేయించారు.వాస్తవానికి ఆదివాసీ చట్టాల ప్రకారంగా గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య భూమి క్రయ విక్రయాలు చెల్లదు,ఆది నిషేధం కూడా.ఐనప్పటికీ కొంతమంది గిరిజన దళారీలు అక్రమ సొమ్ముకు అలవాటుపడి బినామీల అవతారమెత్తి, గిరిజనుల భూములను గిరిజనేతరులకు దారాదత్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో విచ్చలవిడిగా క్రయవిక్రయాలు కొనసాగుతుంది.ఫిబ్రవరి 27 నుండీ నాకు న్యాయం చేయాలంటూ,నా భూమి నాకు ఇప్పించాలంటూ డిమాండ్ చేస్తూ శాంతియుత న్యాయ పోరాటానికి బాలప్రభఉపక్రమించడంతో,9రోజుల తర్వాత స్పందించిన స్థానిక రెవెన్యూ అధికారులు, ఇరుపక్షాల వారిని పిలిచి ప్రాధమిక విచారణ చేపట్టారూ.ఈ విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య క్రయ విక్రయాలు జరిగినట్టు మండల మెజిస్ట్రేట్ ముందు ఒప్పుకున్నారు.బినామీ పేరున నిర్మాణం జరిగినట్టు తెలియజేశారు.చట్టం ఉల్లంఘించి, పెసా కమిటీ ఆధ్వర్యంలోనే క్రయవిక్రయాలు జరిగిందని అందుకు సంబంధించిన పత్రాలు కూడా మెజిస్ట్రేట్ కి అందజేశారు.ఇంతకంటే ఇంకేమి నిజాలు కావాలి మెజిస్ట్రేట్ వారికి?ఇదీ 5వ షెడ్యూల్ భూభాగం.ఇక్కడ 1/70 చట్టం, పేస, ఎల్టీఆర్ చట్టాలు అమల్లో ఉంది,దీని ప్రకారం తక్షణమే అలీ చేపట్టిన నిర్మాణాన్నీ రెవెన్యుఅధికారులు సీజ్ చేయొచ్చు,ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు కానీ అలా చేయలేదు,అధికారులు నామమాత్రపు నోటీసు అంటించారు. చేతులు దులుపుకొన్నారు.అధికారులకు చట్టంపై అవగాహన లేదా? లేక కాసులకు కక్కుర్తిపడ్డరా? అనే సందేహం కలగక మానదు.బాలప్రభ తన భూమి అన్యాక్రాంతం జరిగిందని అధికారులకు పిర్యాదు చేస్తే,ఆది ఏ సర్వేనెంబరూ?ఎన్ని సెంట్లు భూమి?ఆది రెవెన్యు భూమా?పంచాయితీ భూమా?అని గుర్తించడానికి రెవెన్యూ అధికారులకు రెండున్నర ఏండ్లు పట్టిందంటే అధికారుల దోరణి ఎలాంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.అధికారుల ఉదాసీనత,ఆదివాసి బినామీలు, దళారీల విపరీత ధోరణి కారణంగానే గిరిజన భూములు అన్యాక్రాంతం జరుగుతుందనడంలో సందేహం లేదు.23రోజులపాటు న్యాయ పోరాట దీక్ష చేస్తున్న గంపరాయి బాలప్రభకు ఎమేరా న్యాయం దొరుకుతుందో కాలమే సమాధానం చెప్పాలి.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com




# ప్రభుత్వ భూమని గుర్తించిన చర్యలు తీసుకోని అధికారులు

## గతంలో ప్రభుత్వ భూమని గుర్తించి రోజులు వ్యవధిలో ఎల్ పి సి

## గిరిజనులు దుకాణాలు అయితే వెంటనే కూల్చివేస్తారా?

**హుకుంపేట, అస్త్రం ప్రతినిధి :-** హుకుంపేట మండల కేంద్రంలో ఒక గిరిజన మహిళ తన భూమి కోసం చేస్తున్న పోరాటం రోజులు గడుస్తుంది కానీ నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో చంటి బిడ్డతో గజగజలాడే చలిలో ఆరు బయట పడుకున్నా ఆ మహిళను చూసి పలువురు కన్నీటి పర్యం అవుతున్నారు కానీ అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అని పలువురు అంటున్నారు. ఈ సమస్య న్యాయం గిరిజనేతరుడికే దక్కుతుంది అనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఆరోపణలు కాదు వాస్తవం అనే చెప్పాలి ఎందుకంటే గతంలో అధికారులు చేసిన మహోన్నతమైన కార్యక్రమాలే దీనికి నిదర్శనం దీనిలో ముఖ్యంగా రాళ్లగడ్డ వంతెన అవతల ఒక గిరిజనేతరుడు అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని పలు పత్రికల్లో కథనాలు వస్తే ఎట్టకేలకు అధికారులు స్పందించి అక్రమ నిర్మాణం నేరం అది కాకుండా ఇది ప్రభుత్వ భూమి అని గుర్తించి హెచ్చరిక బోర్డు పెట్టి దీనిని కూల్చివేయడం జరుగుతుందని అటు పోలీసులను ఇటు అధికారులను సిద్ధం చేసిన ఎమ్మార్వో కూల్చివేసేందుకు జెసిబి లు అందుబాటులో లేదని కాసులకు చేతులు తడుపుకున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అదే భూమికి రోజులు వ్యవధిలో పొజిషన్ ( ఎల్ పి సి )పత్రాలు ఉన్నాయంటూ తేల్చడం వెనుక కారణం అధికారులే సమాధానం చెప్పాలి. దీన్ని బట్టి చూస్తే గంపరాయి బాల ప్రభకు కూడా అన్యాయం జరిగి తీరుతుందని గుసగుసలు వినబడుతున్నాయి. గతంలో ఇదే హుకుంపేట ప్రధాన కేంద్రంలో బ్రతుకుతెరువుకై మాజీ జెడ్పిటిసి వైసిపి నాయకులు కొర్ర.కాసులమ్మ, గంజాయి. రాజేంద్రప్రసాద్, కొర్లాబు సూర్యామణీ అనే గిరిజనులు బ్రతుకుతెరువుకై షాపులు నిర్మించుకుంటే ఇది ప్రభుత్వ భూమి అని రాత్రికి రాత్రే కూల్చివేశారు. నేడు నాన్ ట్రైబ్ అయినటువంటి తమిళనాడు చెందిన మహ్మద్ అలీ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో నిర్మించాడు




ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టి రోజులు గడుస్తున్న ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన వెంటనే స్థలం కైతే కంచె వేయాలి భవనం అయితే ఎల్ టి ఆర్ కేసు పెట్టి ఆ భవనం సీజ్ చేసి అధికారులు ఆధీనంలోకి తీసుకోవాలి కానీ నేటి వరకు బోర్డు పెట్టడం తప్ప చర్యలు తీసుకోలేదు దీనికి అధికారులు ఏమి సమాధానం చెబుతారో తుది నిర్ణయం వాళ్లే తీసుకోవాలి. కానీ దీనిపై పలు గిరిజన సంఘాలు గిరిజన మహిళా బాలప్రభ తో కలిసి జిల్లా ఉన్నతాధికారులకు సాక్ష్యదారాలతో ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## పాకాల పాటి రఘువర్మ ను గెలిపించండి

**ఏ పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి వెంకటపతి రాజు**




**డుంబ్రిగుడ : వస్త్రం ప్రతినిధి :** ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించాలంటూ మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు .ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పాకాలపాటి రఘువర్మ పోటీచేయుచున్నారని. ఈ సందర్భంగా ఏ పి టి ఎఫ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డుంబ్రిగుడ మండలంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి వెంకటపతి రాజు ఏపీ టిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షు డు జగన్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి చిన్న రావు డుంబ్రిగుడ మండల అధ్యక్షులు ఏ బొబ్బిలి మీ మొదటి ప్రాథన్యత ఓటును 7వ నంబర్ గల పాకాలపాటి రఘువర్మ ను వేసి గెలిపించాలని నమూనా పత్రాలతో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ప్రచారం లో పాల్గొన్నారు.

## కోడిపందాలపై దాడి

### ముగ్గురి అరెస్ట్ రెండు కోళ్లు స్వాధీనం

**చీడి కాడ అస్త్రం ప్రతినిధి :** నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తుండడంతో పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై బి సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తంగుడు బిల్లి గ్రామంలో తీర్థ మహోత్సవం సందర్భంగా కోడిపందాల నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బంది దాడి చేసి అద్దాలు నిర్వహిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రెండు కోళ్లు స్వాధీన పరచుకొని 12 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇదే కాకుండా బహిరంగ మద్యపానం చేస్తున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బ్రిడ్జ్ వద్ద మరమ్మత్తులు పేరుకే అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం పదిర బ్రిడ్జ్ వద్ద భారీ గుంత ఏర్పడడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. రాత్రి సమయంలో కామారెడ్డి సిరిసిల్ల వాహనదారులకు గుంతలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. బ్రిడ్జ్ వద్ద మరమ్మత్తులు మామ మాత్రమే మరమ్మత్తులు చేస్తున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ గావాక్షం వార్త కథనాలకు స్పందించిన ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ సభ్యులకు,.





## బక్కగడ్డ గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### జనసేన నేత గొర్లె వీరవెంకట్.

**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** మండలంలోని వంచుల పంచాయితీ బక్కగడ్డ గ్రామంలో జనసేన పార్టీ నాయకుల గ్రామస్తుల ఆహ్వాన మేరకు గ్రామ సమస్యలుసందర్శించటం జరిగిందన్నారు.గ్రామస్థులు వారి సమస్యలు తెలియజేస్తూ గ్రామానికి రోడ్డు సమస్య ఇబ్బందికరంగా మారిందని. అనేక సార్లు రోడ్డు సమస్యను గత వైసీపీ పార్టీ నాయకులకు స్థానిక నాయకులకు ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన సమస్యను పరిష్కారం చేయలేదని గ్రామస్తులు తెలిపారు. సమస్యలను పరిష్కారం చేస్తారని ఎంతగానో నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే చివరికి మా సమస్యలను పట్టించుకునే నాథుడే లేరని, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారే తప్ప గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకునే నాయకులు కనిపించడం లేదన్నారు. రోడ్డు సమస్య వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్న, పండించే పంట నీ దళారులకు విక్రయించాలన్న రోడ్డు సదుపాయం లేనందువలన సరైన ధరలకు అమ్మలేకపోతున్నామని, అత్యవసర సమయంలో హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళాలంటే డోలిమోత సహాయముతో వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందని వస్తున్న ఎండాకాలంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉంటుందని, ఇదే కాకుండా గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని. జనసేన పార్టీ నాయకులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూగ్రామంలో ఉన్న అనేక సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ సీనియర్ నాయకులు కూడా,మధు, కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దు)(సోషల్ మీడియా ఐటీ ఇంచార్జ్) పోటుకూరి, జయరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లుతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ




**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం నివారణ, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మహిళా లు, బాలల హక్కులు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాలపై విస్తృతంగా చర్చించబడింది. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఈ అంశాలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ సహకారంతో ఇన్ఫ్లూయెన్సర్లు కీలక భూమిక పోషించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,సమాజాన్ని సురక్షితంగా, చట్టపరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. సోషల్ మీడియా ప్రభావాన్ని ఉపయోగించి యువతను సరైన దిశలో నడిపించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ట్రైనీ డీఎస్పీ ఎం.వి. కృష్ణ చైతన్య, ఐటి కోర్ ఎస్సై సురేష్ బాబుసోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, ఇతర ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్ వాడి సిబ్బందికి జ్ఞాన జ్యోతి శిక్షణ

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బిబిఎస్ స్వరూప్ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి సిబ్బందికి మూడు రోజులపాటు జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ లో రిసోర్స్ పర్సన్ గా సిహెచ్ రోజా, లావణ్య బి శ్రీనివాస్ అంగన్వాడి సూపర్వైజర్ వ్యవహరిస్తారు. ఉదయం శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో డి సుశీల హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల చిన్న వయసులోనే మంచి అలవాటు నేర్పించడం విద్యా క్రమశిక్షణ నేర్పించడం అంగన్వాడిని సిబ్బంది కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్నం నుండి కొవ్వూరు జిల్లా కోర్టు సీనియర్ సివిల్స్ జడ్జి జివిఎల్ సరస్వతి హాజరయ్యారు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించి యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అంగన్వాడి సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 112 మంది అంగన్వాడీ సిబ్బంది మరియు ఎంపీడీవో ఎమ్మార్వో ఎంఈఓ కొవ్వూరు ఐసిడిసి సిడిపిఓ డి మమ్మీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ఎన్నికల ప్రచారం



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ముమ్మరంగా స్వతంత్ర అభ్యర్థి జీవి సుందర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులను కలిసి కరపత్రం అందజేసి విద్యా ఉద్యోగం ఉపాధి ఉద్యోగ సమస్యలపై శాసన మండలిలో గళమెత్తే అవకాశం కల్పించాలని మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్ 34 పై వేయాలని ఓటర్లు లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ పుల్లారావు, డి గిరి, పి హరిబాబు, జె చరణ్ పాల్గొన్నారు.

## 'రాజశేఖరానికి పట్టం కట్టలి



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కూటమి నాయకులతో ప్రచారం నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలు కోర్టు, తాళ్లపూడి మండలం వేగేశ్వరం, పెద్దేవం గ్రామం లో ప్రభుత్వపాఠశాల లు సచివాలయ ఉద్యోగస్తులను కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, నిరుద్యోగుల యువతకు ఉద్యోగ అవకాశాలు కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని,పట్టభద్రులు కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరాపనేని చిన్ని, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్, మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
బుధవారం 19 -2-2025

# కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్ కు తీవ్ర అన్యాయం

## ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీ తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామా చేస్తారా?

### బడ్జెట్ ను సవరించాలని వామపక్షాల నిరసన



అస్త్రం ప్రతినిధి కరీంనగర్ :కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని,కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సీపీఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శులు మిల్కూరి వాసుదేవ రెడ్డి,సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జూపాక శ్రీనివాస్ లు విమర్శించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా వామపక్ష పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని,.కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైతులకు, కార్మికులతోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ. 47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని, బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో సైతం కోత పెట్టారని, బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్థులన్నారు. ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీ, బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు. తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామా చేస్తారా ఆలోచించుకోవాల్సిన అవసరముందన్నారు. కార్మిక, రైతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. తెలంగాణలో ఉన్న వనరులను, ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజేప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. జిల్లాకు ట్రిబుల్ ఐటీ ఐఐఎం నవోదయ సైనిక్ స్కూల్ లాంటి సంస్థలు ప్రకటిస్తారని ఆశించినప్పటికీ నిరాశ ఎదురయింది అన్నారు. జిల్లా ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి- మనోహరాబాద్,కరీంనగర్- కాజీపేట రైల్వే లైన్ల ఊసే లేదన్నారు.

ఈ దేశ సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈబడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు. అంతేకాకుండా మౌలిక అంశాలు విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్లుతోపాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన నిధుల కోత విధించారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జిల్లా ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని గప్పాలు కొట్టే బండి సంజయ్ జిల్లాకు కొన్ని నిధులైనా సాధించ లేనప్పుడు కేంద్ర మంత్రిగా ఉండి ఏం లాభమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులను రాబట్టాని సూచించారు. వ్యవసాయ రంగంలో, కార్మిక రంగంలో ఉత్పత్తులను పెంచేవిధంగా బడ్జెట్ ఉండాలన్నారు. మహిళలకు ఆహార భద్రత కొరవడిందన్నారు. మహిళలకు భద్రత కల్పించే విధంగాను, ఆత్మహత్యలు, వలసలను నిరోదించే పద్దతిలో బడ్జెట్ ఉండాలన్నారు. బడ్జెట్‌లో మా నిధులు మేము రాబట్టుకునే విధంగా ప్రజలందరిని సమాయత్తం చేసి పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులుయూ.శ్రీనివాస్,ఎస్.సంపత్,ఎడ్ల రమేష్,కోనేటి నాగమణి, జి రాజేశం,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, కటికనపల్లి బుచ్చన్న యాదవ్, న్యాలపట్ల రాజు, బ్రాహ్మణులపల్లి యుగేందర్, మచ్చ రమేష్ అంజలి, మురళి,సత్యనారాయణ చారీ,హేమంత్,రాజు,కె.రాజు సిపిఐ (ఎంఎల్) జిల్లానాయకులు జిందం ప్రసాద్, ఎం మారుతి జి మల్లేష్, అజయ్, సిపిఎం నాయకులు రాయికంటి శ్రీనివాస్, పున్నం రవి, గజ్జల శ్రీకాంత్, కాంపెల్లిఅరవింద్, కాల్వ సురేష్ యాదవ్ ,వినయ్, నవీన్, రఘుపతి, సురేష్ ,రోహిత్ , బోగేష్, సన్నీ,మహేందర్, తదితరులు పాల్గన్నారు.



# రోడ్డు పనులను వెంటనే పూర్తి చెయ్యాలి

### పాతిరెడ్డి వెంకటరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

అస్త్రం ప్రతినిధి :బెజ్జంకి మండలంలోబేగంపేట గ్రామంలో గ్రామ ప్రజలతో ధర్నా చేయడం జరిగింది.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బెజ్జంకి నుండి బేగంపేట గ్రామానికి 2 వరసల రహదారిని దాదాపు 6 నెలల క్రితం ప్రారంభించి నెలలు గడుస్తున్న గానీ ఆ యొక్క రహదారి ని ఇంకా పూర్తి చేయక పోవడం తో అలాగే రోడ్డు మీద కంకర రాళ్ళను పోసి ఉంచడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు.గురవుతున్నారు.గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలానే ప్రజలని ఇబ్బందులకు గురిచేస్తే వారు తగిన మూల్యం చెల్లించుకున్నారు .కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయగలరు.లేనిచో ప్రజల ఆగ్రహానికి గురవుతారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో చింతలపెల్లి సంజీవ్ రెడ్డి, ఎల శేఖర్ బాబు,కొరివి లక్ష్మయ్య,మస్కట్ మల్లయ్య గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కరపత్రాల ఆవిష్కరణ

### కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు విద్యార్థులందరూ ఇలాంటి పోటీ పరీక్షలు రాసి వచ్చే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు

అనంతరం ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 24 25 తేదీలలో జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే విద్యార్థులు చదువులో ముందుండాలని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు వారి లోపల భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు 24న సిరిసిల్ల డివిజన్ వ్యాప్తంగా 25న వేములవాడ డివిజన్ వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఇట్టి టాలెంట్ టెస్టులు పరీక్ష ఫీజు 30 రూపాయలు ఉంటుందని తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23 తేదీ లోపు ఎస్ఎఫ్ఐ నాయకుల లేదా సంబంధిత పాఠశాలలో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు .గుండెల్లి కళ్యాణ్ 7815924830, జాలపల్లి మనోజ్ 9441760430మల్లారపు ప్రశాంత్ 9908246341 లను సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ నాయకులు రాబిన్సన్, సాయి చరణ్, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు



# ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలు కానీ రాజీవ్ ఆరోగ్యశ్రీ

## ఇబ్బందులు పడుతున్న రోగులు చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు రోగులు

## పట్టిచుకోనీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు




అస్త్రం ప్రతినిధి :మంచిర్యాల జిల్లా కేంద్రం మేడికల్ హబ్ గా మారుతుంది. పెరుగుతున్న రోగులకు అనుగుణంగా ఆసుపత్రుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.మంచిర్యాలకు జిల్లాలోని ప్రజలతో పాటు పక్కనే ఉన్న కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ప్రజలు వైద్య సేవల కొరకు మంచిర్యాలకు వస్తున్నారు. అయితే, మంచిర్యాలలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం పేదలకు ఇబ్బందిగా మారింది.ప్రస్తుతం మంచిర్యాలలో అతి కొద్ది ప్రైవేట్ ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉండగా, వాటిలోనూ పూర్తిస్థాయిలో చికిత్స లభించడం లేదు. తగిన వసతులు కలిగిన ప్రైవేట్ ఆసుపత్రులను గుర్తించి, ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తే వేలాది మంది పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని జిల్లా ప్రజలుఅభిప్రాయపడుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల వరకు వైద్య ఖర్చును ఆరోగ్యశ్రీ ద్వారా భరిస్తుండగా అది పూర్తిగా అమలుకాకపోవడం ప్రజలకు నష్టం కలిగిస్తోంది. మంచిర్యాలలోని ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని వైద్య సేవలు అందేలా చూడాలని, 24 గంటల అత్యవసర చికిత్స అందించే ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే పలు ఆసుపత్రులు అత్యవసర సేవల కోసం బోర్డులు పెట్టుకున్న తగిన సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చికిత్స కోసం హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా మంచిర్యాలలోనే ఆరోగ్యశ్రీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేద ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి ప్రత్యేక విభాగాన్ని సిబ్బందిని ఎర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలుకు సంబంధించి ప్రభుత్వం తక్షణమే సమగ్ర సమీక్ష నిర్వహించాలి. అవసరమైన అన్ని చర్యలు తీసుకోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి ఆరోగ్య శ్రీ సేవలను మరింత విస్తరించి.పేదలకు ఇబ్బందులు లేకుండ చూడాలి.... పేదలకు అనారోగ్య సమస్యలు వస్తే ఇతర ప్రాంతాలకు పోవల్సిన అవసరం వస్తుంది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకపోయాము... కానీ ఇప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదు.సామాజిక కార్యకర్త.వంజరి వెంకటేశ్.